ANDHRA BHOOMI Phone: Editorial—74003
SECUNDERABAD ANDHRA PRADESH Office -Three Lines 72126
Reg. H 309

16. 11.67 ఉప.పం* *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

111815

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్థ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

1967 ఏప్రిల్ 1 నుంచి

క్లాసిఫైడ్ 249 సెం.మీ వరకు సెం.మీ. 1కి 3-00
కాంట్రాక్టు 250 సెం.మీ 12 నెలలకు .. 2-00
కంపెనీ ఉత్తర్వులు కోర్టు నోటీసులు } సెం.మీ. 4-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు } పరి భాషల్లో అదనం

వివరాలకు : అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

సంపుటి 8 : సంచిక 45 * సికింద్రాబాద్ 16.11.1967 గురువారం * 6 పేజీలు : 10 పైసలు

మంగళాడామ్‌పై ప్రధాని హర్ష ప్రకటనకు ప్రతిపక్షాల అభ్యంతరం

కాశ్మీర్‌పై వైఖరి మారిసట్లేనని లోక్‌సభలో పలుమారి విమర్శ

మన హక్కులకు ఎంత మాత్రం భంగం కలగలేదని ఇందిరాగాంధీ వాదం

న్యూఢిల్లీ నవంబర్ 15 (పి.టి.ఐ)

ఆక్రమిత కాశ్మీర్‌లో మంగళా డామ్‌ను పాకిస్థాన్ నిర్మించడం వల్ల కానీ, ఆ డామ్ నిర్మాణం పూర్తి అయిన సందర్భంలో అయూబ్ ఖాన్‌కు తాను అభినందన సందేశం పంపడం వలకానీ కాశ్మీర్ పట్ల ప్రభుత్వ వైఖరి మారినట్లు భావించరాదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో పలుమార్లు చెప్పారు.

పాకిస్తాన్ ఆక్రమించిన ఆ ప్రాంతాన్ని తిరిగి వశపరచుకోవాలనే ప్రభుత నిర్ణయం సడలినట్టుగా కూడా భావించరాదని సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆమె చెప్పారు.

పి. యస్. పి. సభ్యుడు శ్రీనాథ్ పాయ్ ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానంపై సుదీర్ఘమైన ప్రకటన చేసిన అనంతరం సభ్యుల ప్రశ్నకు సమాధానం చెబుతున్నప్పుడు ప్రధానికి పలుసార్లు అంతరాయం కలిగించారు.

"మంగళాడామ్ నిర్మాణం పూర్తి అయినందుకు అభినందన సందేశం పంపడం చేత కాశ్మీర్ మన దేశంలో అంతర్భాగమనే వైఖరిలో మార్పు తీసుకు రావడం లేదని ప్రతి భావించింది.

అయూబ్ ఖాన్‌కు అభినందన సందేశం పంపటం కాశ్మీర్‌పై మనవైఖరి మారలేదని ప్రజలకు సవిధంగా చెప్ప గలమని శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి (ఇండి) ప్రశ్నించారు.

తన ప్రశ్నకు ప్రధాని సమాధానం ఇవ్వాలని స్పీకర్ అనకపోవడ వల అయన ఆతరువాత సభనుండి వాకౌట్ చేసారు.

సభా కార్యక్రమం సాఫీగా సాగితే తప్ప ప్రధాని సమాధానాలు ఇవ్వాలని చెప్పబోనని స్పీకర్ హెచ్చరిక చేయ వలసివచ్చిన దానిని ఇట్టేచూ సభ్యులు ఏ విధగా అడుగడుగునా అంతరాయాలు కల్పించినది విదిత మవుతుంది.

సరిగా ఒక వాక్యం కూడా చెప్ప నివ్వడ లేదనీ తాను చెప్పేదేదో విన కుండానే ప్రతిపక్ష సభ్యులు అడ్డు పడ్తున్నారనీ శ్రీమతి ఇందిరాగాంధీ ఫిర్యాదు చేసారు.

"జనసంఘంలో అయితే అది మౌలికమైన అభిప్రాయభేదాలు ఉన్నాయని ప్రధాని చెప్పినప్పుడు ఆ పార్టీ సభ్యుల తీవ్రమైన ఆక్షేపణ తెలిపారు.

మంగళా డామ్‌ను నిర్మించడంపై భద్రతామండలికి ఫిర్యాదు చేసూ మన ప్రభుత్వం వ్రాసిన లేఖలనే శ్రీ నాథ్ పాయ్ ఉదహరించారు. మంగళాడామ్ నిర్మాణ కార్యక్రమానికి పూనుకోవడం భారతదేశ సార్వభౌమాధికారాలకు భంగకరమనీ ఆ ప్రాంత ప్రజల అభిమతాలకు విరుద్ధమనీ ఐక్యరాజ్య సమితి తీర్మానాలను ఉల్లంఘించడమేననీ పేర్కొంటూ కనీసం మూడుసార్లు యీ లేఖా భద్రతామండలికి ఇండియా లేఖలు వ్రాసింది దానికి అభినందన సందేశం పంపడానికి ఎక్కడ సామ్యం కుదురుతుందని ఆయన ప్రశ్నించారు.

పాకిస్తాన్‌లో స్నేహసంబంధాలు అవసరమే అయితే మన సార్వభౌమాధికారాలను పణంగా పెట్టి మాత్రం స్నేహాన్ని కొనితెచ్చుకోలేమని ఆయన అన్నారు.

కాశ్మీర్‌పై 1947లో పాకిస్తాన్ దురాక్రమణ జరిపిందే వేరే మన వైఖరి మరి ఆ వైఖరి ఇప్పుడు మారినదా అని కూడా ఆయన ప్రశ్నించారు.

ఆ డామ్ నిర్మించిందుకు ఇప్పుడు అభినందన తెలపడమంటే ఆనాటి దురాక్రమణను సమ్మతించినట్టు కాదా? అని కూడా శ్రీ వాజ్‌పాయ్ అడిగారు.

"దానివల్ల మన హక్కులకూ ఎట్టి భంగం వాటిల్లలేదు. ఆ విషయాన్ని నా ప్రకటనలోనే స్పష్టం చేసాను. సింధూ నదీ జలాల పంపిణీ ఒప్పందంలో కూడా అంశం ఉన్నది మన వైఖరిలో కూడా ఎటువంటి మార్పులేదు. ఈ విషయాన్ని ఇంకా ఎన్నిమార్లు చెప్పమన్నా చెబుతాము" అని ప్రధాని సమాధానమిచ్చారు.

సింధూనదీ జలాలపై ఒప్పందం కుదుర్చుకోక పూర్వం 1957లోనూ, 1958లోనూ 1959లోనూ మంగళాడామ్ నిర్మాణంపై అభ్యంతరాలు తెలిపారు ఆ డామ్ ఏ ప్రాంతంలో అయితే ఉన్నదో ఆ ప్రాంతంపై మన సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు 1960లో కుదుర్చుకున్న ఒప్పందంలోనే ఉన్నది కాబట్టి కాశ్మీర్ విషయంలో ఏదో రాజీ వైఖరి ఇప్పుడు ప్రదర్శిస్తున్నామనే వాదనకే తావులేదని ప్రధాని స్పష్టంగా చెప్పారు.

మంగళాడామ్ నిర్మాణంవల్ల పాకిస్తాన్‌కు ఇంకా అధికంగా నీరు సరఫరా అవుతుందనీ, అందువల్ల సింధూనదీ జలాల ఒప్పందం ప్రకారం మనకు కూడా అదనపు నీరు రావలసి ఉన్నదని అంతకుముందు చేసిన ప్రకటనలో ప్రధాని పేర్కొన్నారు మంగళాడామ్ నిర్మాణం త్వరగా పూర్తయినందువల్ల సంధునదికి కల ఉపనదుల ద్వారా మనం కూడా ఇంకా అదనంగా ఎంతనీరు సరఫరా చేసుకోవచ్చునే విషయంపై ఆ ఒప్పందం క్రింద నియామకమైన భారత కమిషనర్ పాకిస్తాన్ అధికారులతో చర్చలు జరుపుతున్నారు.

ఆ అదనపు నీటివల్ల పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌లకు లాభం చేకూరుతుందని, ప్రధాని తమ ప్రకటనలో పేర్కొన్నారు.

'బానిసత్వంలో జన్మించిన నాయకత్వం'

అహమదాబాద్. నవంబర్ 15 (యు.ఎన్.ఐ)

స్వతంత్ర భారతంలో జన్మించిన నాయకులు దేశానికి ఆర్థిక స్వాతంత్ర్యం సాధించి పెట్టగలరన్న ఆశాభావాన్ని ఉపరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి వ్యక్తం చేశారు.

ఇక్కడికి సుమారు 11 కిలోమీటర్ల దూరంలో నున్న కట్వాడాలో నిన్న జరిగిన శాలల సమావేశంలో ప్రసంగిస్తూ, దేశానికి ప్రస్తుతం నాయకత్వం వహిస్తున్న తరం బానిసత్వంలో జన్మించిందనీ, అది గాంధీజీ వంటి మహోన్నత ఆదర్శాలను విస్మరించడంవల్ల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించ లేకపోయిందని ఆయన అన్నారు.

రాష్ట్రాల సరిహద్దులు, భాషా సమస్యపై ఆందోళనలకు దిగడంపట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు ఈ తగాదాలలో ఇరుక్కొని దేశానికి అతి ప్రధానమైన ఆర్థిక సమస్యలను విస్మరించారని శ్రీ గిరి అన్నారు.

ఏడెన్‌కు ఫ్లాసీ సేనల పురోగమనం

అలీక్స్, నవంబర్ 15 (రాయిటర్)

దక్షిణయెమన్ విమోచన సంఘటన (ఫ్లాసీ) సైన్యం ఏడెన్ పైకి దాడి వెడలుతున్నట్టు ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి చెప్పినట్టు కైరో రేడియో ప్రకటించింది.

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికపై నాయకుల సమాలోచనలు

పదవిలో కొనసాగడానికి కామరాజ్ విముఖత

న్యూఢిల్లీ నవంబర్ 15 (యు.ఎన్.ఐ)

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం రేపు జరగనున్నదన్న తరుణంలో పార్టీ వర్గాలలో తీవ్ర సంరంభం వల్ల అధ్యక్షుడుగా కొనసాగడం శ్రీ కామరాజ్‌కు సమ్మతం కాదన్న విషయ స్పష్టపడుతున్నది.

నేటి సాయంత్రం శ్రీ కామరాజ్ పార్లమెంటు భవనంలో ప్రధాని ఇందిరాగాంధీని కలుసుకొన్నారు నూతన అధ్యక్షుడి ఎన్నిక సక్రమంగా జరిగేట్టు చూడడం అవసరమని అందుకై సాధ్యమైన ప్రయత్నాలన్నీ చేయాలని వారుభయులు అంగీకరించినట్టు తెలుస్తున్నది.

ప్రధానితో 20 నిముషాలసేపు జరిపిన చర్చలను గురించి వెల్లడించడానికి శ్రీ కామరాజ్ నిరాకరించారు పోటీకి సిద్ధపడుతున్న వివిధ అభ్యర్థుల విషయాన్ని కూడా వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్ ఇంకా ... అధ్యక్షుడుగా కొనసాగడంపై తాను ... ప్రకటించిన ప్రధాని ఈ సందర్భంలో స్పష్టపరిచినట్టు తెలుస్తున్నది. ఒకవ్యక్తికి రెండు పర్యాయాలకు మించి ...

(మిగతా 8వ పేజీలో)

బీహార్ గ్రామంలో మతకలహాలు: ఐదుగురి మరణం

ముజఫర్‌పూర్ నవంబర్ 15 (యు.ఎన్.ఐ)

ఇక్కడకు దాదాపు 80 మైళ్ళ దూరానకల రామ్‌పూర్‌లో మొన్న రాత్రి మతకలహం ప్రబలి చగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

మహావీర్ హనుమాన్ భక్తులు ఊరేగింపు సందర్భంగా ఆందోళన చేస్తుండగా ... ఇక్కడకు చేరిన వార్తల ద్వారా తెలుస్తున్నది. దాదాపు 50 ఇళ్లకు దుండగులు నిప్పు పెట్టారు.

... సమయంలో ... తన పోలీస్ బలగం ... కూడా నిరోధించలేక పోయినదని బీహార్ పోలీస్ ... శ్రీ రామనంద్ తివారీ చెప్పారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశం నుండి పి. యస్. పి. వాకౌట్

భోపాల్ నవంబర్ 15 (పి.టి.ఐ)

రాజ్‌గఢ్ పట్టణంలో గత నెలలో జరిగిన మతకలహాలపై న్యాయ విచారణ జరపడానికి ప్రభుత్వ నిరాకరించడంపట్ల నిరసనగా మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశం నుండి పి యస్.పి. సభ్యులు నిన్న వాకౌట్ చేశారు.

అధికార పక్షమైన సంయుక్త విధాయక్ దళ్‌తో భాగస్వామిగా ఉన్న పి. యస్. పి. తో పాటు పతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా వాకౌట్ చేశారు.

ఆ మతకలహాలపై న్యాయ విచారణ తీర్మానం ప్రవేశపెట్టడానికి అనుమతి లభించక పోవడం కూడా వాకౌట్‌కు కారణం.

జాన్సన్ సూచనకు హనోయ్ నిరాకరణ

హాంకాంగ్ నవంబరు 15 (రాయిటర్)

ఒక నౌకలో కూర్చుని వియత్నాంలో శాంతి సాధనకు చర్చలు జరుపుదామని జాన్సన్ చేసిన సూచనను హనోయ్ నిరాకరించింది.

దురాక్రమణను మరింత తీవ్రం చేయడానికే జాన్సన్ అలా బొల్లి కబుర్లు చెపుతున్నారని హనోయ్ పత్రిక ఖండించింది.

జాన్సన్ నిజంగా శాంతినే కోరితే ఉత్తర వియత్నామ్‌పై దాడులు విరమించడం దక్షిణ వియత్నామ్ నుండి వైదొలగడం చేయాలని ఆ పత్రిక మరో సారి స్పష్టీకరించింది.

దేశ ఆర్థిక స్థితిపై సమాచయుత సంస్థ దేశాల సంతృప్తి

వచ్చే సంవత్సరానికి ఇతోధికంగా సహాయం అవసరం కాగలదని గుర్తింపు

పారిస్. నవంబర్ 15 (ఎ ఎఫ్ పి)

భారతదేశ ఆర్థిక పరిస్థితి ఇకముందు బాగుపడగలదని గత రెండు రోజులుగా ఇక్కడ జరిగిన సహాయక దేశాల సంస్థ సమావేశం ఆశాభావం ప్రకటించినది.

సమావేశానంతరం వెలువరించిన ఒక ప్రతిక ప్రకటనలో పై విధంగా ఆశాభావ వ్యక్తపరిచారు.

వర్తమాన వ్యవసాయ సంవత్సరానికి ఇండియా ఆహారధాన్యాల ఉత్పత్తి 960 లక్ష టన్నులకు పెరగగలదని అంచనా వేసినట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

గత రెండు సంవత్సరాల కరువు కాలంలో విపత్తును నివారించగలిగినందుకు భారత ప్రభుత్వాన్ని సంస్థ అభినందించినది.

మరి కొన్ని నెలల్లో ఆర్థిక పరిస్థితి బాగుపడే అవకాశాలు ఉన్నవని సంస్థ భావిస్తున్నది. ఎగుమతులు పెంపొందించడానికి జరుగుతున్న కృషిని కుటుంబ నియంత్రణకు జరుగుతున్న కృషిని సంస్థ ప్రశంసించినది

ఆర్థికాభివృద్ధి శీఘ్రతరంగా జరుగనున్నందున దిగుమతి అవసరాలుకూడా ఎక్కువ కాగలవని ఫలితంగా విదేశీ సహాయావసరాలుకూడా పెరగగలవని సంస్థ భావించినది.

"1967 68 సంవత్సరానికిగాను సహాయక సంస్థ దేశాలు కొన్ని ఇదివరకే సహాయ మొత్తాలను నిర్ణయించడం జరిగింది మరికొన్ని ఆయా మొత్తాలను గురించి ఒప్పందాలు కుదుర్చుకోవడం జరుగుతున్నది కొన్ని దేశాలలో శాసన రీత్యా పొమ్మును జారు ఏర్పాట్లు పూర్తి అయిన తర్వాత ఇంకా హెచ్చు మొత్తాన్ని సహాయంచేసే విషయమై అంగీకారానికి రావడం జరుగుతుంది అని ప్రకటనలో పేర్కొన్నారు

ప్రపంచ సమావేశం ఇండియా కు హెచ్చు మొత్తాన్ని మంజూరుచేసే విషయం పరిశీలించడానికి జరగలేదని ఆర్థిక పరిస్థితిని సమీక్షించడమే సమావేశ లక్ష్యమంప పంచబ్యాంకు ఆసియా విభాగ అధిపతి పీటర్ మ్. కార్గిల్ నిన్న ఇక్కడ అన్నారు. భారత ప్రతినిధివర్గ సభ్యులు చెప్పిన విషయాలు అత్యంత సంతృప్తికరంగా ఉన్నాయని, గా ఉన్నవని ఆయన అన్నారు. వివిధ రంగాలలో ఇండియా సాధించిన ప్రగతి పట్ల ఆయన హర్షం తెలియజేసారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"వ్యవసాయరంగంలో ఈ యేడాది అత్యధిక పంటలు పండగలవని తెలుసు కున్నాము. ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసినందు వల్ల వేగాను. భారత ప్రభుత్వం తీసుకొన్న కొన్న చర్యలు ఇప్పుడు ఫలిస్తున్నందుకుగాను సంస్థ సభ్యదేశాలు హర్షిస్తున్నవి.

శ్రీ కార్గిల్ పత్రికా ప్రతినిధులకు

(మిగతా 2వ పేజీలో)

వచ్చేవారం భాషా చట్టం సవరణ బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబర్ 15 (పి.టి.ఐ)

అధికార భాషాచట్టం సవరణబిల్లును హోమ్‌మంత్రి శ్రీ చవన్ వచ్చేవారం ప్రారంభంలో లోక్‌సభకు సమర్పిస్తారని తెలుస్తున్నది.

మరికొన్ని సంవత్సరాలు ఎరువులకొరత తప్పదని అంచనా

హైదరాబాద్, నవంబర్ 15

1972-73 సంవత్సరం నాటికి దేశంలో ఎరువుల ఉత్పత్తి 40 లక్షల టన్నుల మేరకు పెరుగుతున్నప్పటికీ మరికొన్ని సంవత్సరాలకు దేశం ఎరువుల విషయంలో స్వయం సమృద్ధం కాజాలదని ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ట్రాంబే విభాగం జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. కె. ముఖర్జీ నిన్న ఇక్కడ అన్నారు

వాణిజ్య పరిశ్రమల మండలి సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అభిప్రాయం వ్యక్తపరిచారు.

వర్ధమాన దేశాలకు సహాయానికై ద్రవ్యనిధి సౌకర్యం

ఐక్యరాజ్యసమితి నవంబర్ 15 (రాయిటర్)

వర్ధమాన దేశాలలో ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడానికిగాను అంతర్జాతీయ ద్రవ్యనిధినుండి సభ్యత్వంఉన్న దేశాలు ఇతోధికంగా ధనాన్ని తీసుకొనడానికి అవకాశం ఉన్నది.

ఈ కొత్త సౌకర్యాన్ని గురించి ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్ పీర్ పాల్ ష్వీట్జర్ నిన్న ప్రకటించారు

అంతర్జాతీయ ద్రవ్యనిధి ఏర్పాటైన తర్వాత పరిణామం లో ఇది ముఖ్యమైనదని ఆయన అన్నారు

విదేశీమారక ద్రవ్య అవసరాలకుగాను సభ్యత్వదేశాలు నిధినుండి రుణాలు తీసుకొనవచ్చు.

'పార్టీ ప్రయోజనాల రక్షణకు సాధనంగా గవర్నర్ల వినియోగం'

కేంద్ర ప్రభుత్వంపై లోకసభలో ప్రతిపక్షాల నిశిత విమర్శ

న్యూఢిల్లీ నవంబర్ 15 (పి టి ఐ, యు ఎన్ ఐ)

కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తన రాజకీయ లక్ష్యాల సాధన కోసం అక్రమంగా రాష్ట్ర గవర్నర్లను వినియోగించు కుంటున్నదని ప్రతిపక్ష పార్టీలు నేడు లోక్‌సభలో నిశితంగా విమర్శించాయి

ఆ విషయంపై నాలుగు గంటలసేపు సాగిన చర్చను శ్రీ మధు లిమాయే ప్రారంభించారు. బీహార్, పశ్చిమ బెంగాల్ గవర్నర్ల వియయాన్ని శ్రీ నాథ్ పాయ్ ఉదాహరణగా పేర్కొన్నారు.

అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసినదని ముఖ్యమంత్రికి "ఆదేశాలు" జారీచేసే అధికారం పశ్చిమ బెంగాల్ గవర్నరుకు లేదని ఆయన అన్నారు.

రాష్ట్రపతి ప్రభుత్వం ప్రత్యేకించి శ్రీ నిత్యానంద కనుంగో బీహార్ గవర్నర్‌గా నియమించడం సరికాదని ఆయన విమర్శించారు.

"గత లోకసభ పొరపాట్లను సవరించుకొని ఇప్పుడు ఆ నియామక ఉత్తర్వులను రద్దు చేయండి" అని ఆయన చెప్పారు బానిసత్వంలో తీవ్రమైన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వ సూచనను వ్యతిరేకించి, గవర్నర్‌ను నియమిస్తే రాజ్యాంగ సంబంధమైన చిక్కు పరిస్థితి ఏర్పడుతుంది. దానికి కేంద్రప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

"ఆ రాష్ట్రాలు మా ఢిల్లీకి వలస ప్రాంతాలు కావు. ఫెడరల్ వ్యవస్థ కల మన దేశంలో అసెంబ్లీలు కూడా కేంద్రంతో సమానమైనవేనని ఆయన చెప్పారు.

రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు జరిగేట్టు చూడడానికి కాక కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సహాయకులుగా గవర్నర్లను కేంద్రం వినియోగించుకుంటున్నదని అదిగర్ల నీయకని పేర్కొంటూ జనసంఘ్ ఉభయ కమ్యూనిస్ట్ పార్టీల, ఎస్ ఎస్. పి సభ్యులు సంతకాలు చేసిన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ నాథ్ పాయ్ పై విధంగా విమర్శించారు.

కేంద్రప్రభుత్వం ప్రాతినిధ్యంవల్ల వేరొకరు రాష్ట్ర ప్రభుత్వ ... కాక మొత్తం రాజ్యాంగ సూత్రాల పాటి పునకు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలకుకూడా హానికలుగుతుందని ఆయన హెచ్చరించారు.

కేంద్రానికిరాష్ట్రాలకుమధ్య సత్సంబంధాలు కొనసాగేటట్టు చూడడానికే గవర్నర్లనియామక పద్ధతిని రాజ్యాంగ నిర్ణేతలు సూచించారు. కానీ గతఇరవై సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన స్వప్రయోజనాలకోసం గవర్నర్లను సాధనంగా వినియోగించుకొన్నదని ఆయన విమర్శించారు

విచ్ఛిన్నం అవుతున్న కాంగ్రెస్ పార్టీ అవిధగా గవర్నర్ పదవులను దుర్వినియోగపరచినదని ఆయన అన్నారు

ఎన్నికలలో ఓడిపోయి, అప్రతిష్ఠ పాలై, మరోచోట ఎక్కడా స్థానం లేని కాంగ్రెస్ వాదులను పోషించడానికే గవర్నర్ పదవులను కాంగ్రెస్ ఉపయోగించుకున్నది. అవిధంగా ఆస్థానాల ప్రతిష్ఠకే భంగం కలుగజేసినదని ఆయన అన్నారు.

పతి రాష్ట్రప్రభుత్వమూ రాజ్యాంగమూ ... పాటించేట్టు చూడవలసిన బాధ్యత కేంద్రంపై ఉన్నదని అయితే కేంద్రం చేసినపనులన్నీ రాజ్యాంగానికి కళంకం తెచ్చేవిగా ఉన్నాయి బీహార్ గవర్నర్‌గా కనుంగో నియమించడమే దానికి నిదర్శనం ...

ఉదాహరణ అని ఆయన అన్నారు.

రాజ్యాంగ సూత్రాల పక్రమ అమలుకు ప్రజల చేయనున్నకృషి చేస్తానవేదే గవర్నరు ప్రమాణ స్వీకరణ పాఠాంశంతప్ప కేంద్రలోని అధికార

(మిగతా 8వ పేజీలో)

సెక్రెటేరియట్ వద్ద ఆసుపత్రుల సిబ్బంది "ధర్నా"

హైదరాబాద్ నవంబర్ 15 (యు ఎన్ ఐ)

నగర లోని ఆసుపత్రుల సిబ్బంది ... ఉండి ... యున తమ కోర్కెల సాధనకై సెక్రెటేరియట్ వద్ద నేడు "ధర్నా" జరిపారు.

తమకోర్కెల పరిష్కారం జరగకపోతే సమ్మె లో రాష్ట్ర వ్యాప్తంగా నిరాహారదీక్ష ప్రారంభించగలమని ఉద్యోగుల సంఘ ప్రతినిధి అన్నారు.

ప్రపంచంకరిత మైన వృత్తి నిర్వహిస్తున్నందుకు భత్యం, వసతి గృహాలు, బస్ పాసులలో రాయితీ మొదలైన కోర్కెల సాధనకై వారి ఆందోళన జరుపుతున్నారు.

పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ నవంబర్ 15 (యు ఎన్. ఐ.)

ఈ నెల 27వ తేదీన ప్రారంభం కానున్న పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రక్షణ కల్పించాలని వివిధ మెడికల్ కాలేజీల విద్యార్థుల ప్రతినిధివర్గం ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌ఛాన్సెలర్ డాక్టర్ డి యస్. రెడ్డిని కలుసుకొని విజ్ఞప్తి చేసింది.

ఈ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ మెడికల్ కాలేజీల విద్యార్థుల నాయకులలో ఒకవర్గం ఆందోళన చేస్తున్నది గడచిన మాసంలో సుమారు 200 మంది విద్యార్థులు రిజిస్ట్రార్‌ను, ప్రిన్సిపాల్‌ను పదిమిది గంటలసేపు ఘెరావ్ చేశారు

విద్యార్థులకు రక్షణ కల్పించడానికి సాధ్యమైన ఏర్పాట్లన్నీ చేస్తామని, వారు ఏవిధమైన ఆందోళన చెందకుండా పరీక్షలకు హాజరుకావచ్చునని శ్రీ డి. ఎస్ రెడ్డి ఈ ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది

ఈ ప్రతినిధివర్గానికి ఉస్మానియా మెడికల్ కాలేజీవిద్యార్థుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ భాగ్యరెడ్డి నాయకత్వం వహించారు.

రెండవసంవత్సర పరీక్ష తేదీల మార్పు

ఎమ్ బి బి ఎస్. మొదటి సంవత్సర పరీక్ష (ఎమ్ బి బి ఎస్ రెండవపరీక్ష లోగడ ప్రకటించినట్టు 1967 జనవరి 23వ తేదీనకాక 1968 జనవరి 8వ తేదీనే ప్రారంభమవుతాయని ఉస్మానియా యూనివర్శిటీ పరీక్షా నిర్వాహణాధికారి నేడు ప్రకటించారు.

ఎమ్ బి బి ఎస్ మూడవసంవత్సరం పరోక్షపరీక్ష మాత్రం ఇదివరకు ప్రకటించినట్టుగానే నవంబర్ 27వ తేదీన ప్రారంభమవుతుంది.

మునిసిపల్ పన్నుల హెచ్చింపునకు కమిషనర్ ప్రతిపాదన

1968 69 బడ్జెట్ ప్రతిపాదనలు స్థాయిసంఘానికి సమర్పణ: నీటిపన్ను ఒకశాతం తగ్గించాలనిసూచన

హైదరాబాద్ నవంబర్ 15 (యు ఎన్ ఐ)

నగరమునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ గిరిధరలాల్ సక్సేనా 1968 69 మునిసిపల్ బడ్జెట్ ముసాయిదా ప్రతిపాదనలను స్థాయీసంఘానికి సమర్పించారు.

ఇంటిపన్ను పారిశుద్ధ్య వీధి దీపాల పన్నులను హెచ్చించాలని నీటి పన్నును ఒకశాతం తగ్గించాలని కమిషనర్ సిఫార్సు చేశారు.

1968 69 లో ఆదాయం కూడా వ్యయం 4 77 6 93. రూపాయలు ఉంటుందని మిగులు కానీ లోటు కానీ ఉండదని కమిషనర్ అంచనా వేశారు

మునిసిపల్ పాలనా యంత్రాంగపు విధిశాఖల అవసరాలను సమావేశాలను దృష్టిలో ఉంచుకొని తాము వచ్చే ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించామని కమిషనర్ పేర్కొన్నారు.

ప్రభుత్వ వ్యయంలో పదిశాతం కోత కారణంగా అనుకున్న నిధులు అందకపోవడం, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉండటం వల్ల పన్నులలో సర్దుబాటు చేయవలసివచ్చినదని పారిశుద్ధ్య పన్నును ఇప్పుడున్న శిశాత ... 4 శాతానికి, వీధిదీపాల పన్నును ఇప్పుడున్న రెండు శాతం నుండి ... శాతానికి పెంచాలని ప్రతిపాదించామని ఆయన పేర్కొన్నారు

ప్రైవేటు పన్నుకింద అదనంగా విధిస్తున్న రెండు శాతాన్ని రద్దు చేయాలని సికిందరాబాద్ డివిజన్‌లో నీటిపన్నును ఇప్పుడున్న మూడున్నర శాతం నుండి రెండున్నర శాతానికి తగ్గించాలని కూడా ఆయన ప్రతిపాదించారు. అంటే ఇకమీదట సికిందరాబాద్ డివిజన్‌లోని అన్ని ఇళ్లపైన నల్లాలు ఉన్నాయా లేవా అనే విచక్షణ లేకుండా ఒకేరేటు ప్రకారం నీటిపన్ను పడుతుంది అలాగే ఇ ... విధంతో నిమిత్తం లేకుండా ఒకేరేటు ప్రకారం డెయిలేజీ పన్నుపడుతుంది.

ప్రజల సౌకర్యార్థ చేపట్టినపనులలో గత సంవత్సరంనుండి మిగిలిపోయిన పనుల పై ఖర్చుకు 84 లక్షలు ఇతర పనులకు 108 లక్షలు కేటాయించారు.

మునిసిపల్ రోడ్లను ఉపయోగించే మోటారువాహనాలపై "చక్రంపన్ను" విధి ప్రకాశనం చేయాలని ప్రభుత్వాన్ని కోరవలసినదిగా కమిషనర్ స్థాయీ సంఘానికి సూచించారు

కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచడానికిగాను అక్టాయ్ పన్నును మళ్ళీ విధించాలని అగ్నిపన్ను రోడ్డుపన్ను వినోదప్రదర్శనలపన్ను టింబర్ పన్ను మొదలగు పన్నులన్నీ విధించాలనికూడా ఆయన సూచించారు.

భద్రతామండలి సమావేశం

ఐక్యరాజ్యసమితి నవంబర్ 15

పశ్చిమాసియా సమస్యపై చర్చించేనిమిత్తం భద్రతామండలి నేటి రాత్రి 10-45 గంటలకు సమావేశమైనది.

పంచాంగం

గురువారం- నవంబరు 16

స్వస్తి(శ్రీ) చాంద్రమాన ప్లవంగనామ సంవత్సర కార్తీక శుక్ల చతుర్దశి. పగలు గం 7-49 నిఅ వరకు. పూర్ణిమ. భరణి నక్షత్రం గం 2-08 నిఅవరకు తర్వాత కృత్తిక, వర్జ్యం ఉదయ గం 9 54 నిఅ నుండి గం 11-43 నిఅ వరకు.

ఉదయము ఏ క్రొత్త వ్యాపారములకూ శుభము కాదు. క్రీడారంగ సంబంధ విషయము వ్యాపారపు ఒప్పందములు గృహములు భూములు కొనుగోలుచేయుట ప్రయాణములూ ఉద్యోగ ప్రయత్నములు, స్పెక్యులేషన్ ల ఫలితముల నీయజాలవు.

మధ్యాహ్న సాయంసమయములు వ్యాపార సంబంధ విషయములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషనుకూ, భహిరంగ సభలకూ, బంధుమిత్రులనుండి సహాయా పేక్షకూ శుభము.

వ్యాపారంగం:- వెండి బంగారములు మానెలు మానెగింజలు స్టాకులు స్థిర యథాతథముగా ముండును ప్రత్తి జనపనారధర హెచ్చును.

ఆంధ్రభూమి

గురువారం, 16 నవంబర్ 67

అనవసర ప్రాముఖ్యం లభిస్తున్న సమస్య

కాంగ్రెస్ పార్టీలో ఎన్ని బలహీనతలున్నప్పటికీ ఒక గొప్పతనం కూడా ఉన్నది అవసరమైనప్పుడల్లా వారు ఒక కొత్త సమస్యను సృష్టించగలరు. ఈ సంస్థ వ్యవహారాలలో ఎప్పుడూ కొత్తదనం లేదని వాపోవలసిన తరుణం రాదు ఒక వేళ ఏదేని సమయంలో స్తబ్దత ఏర్పడదంటే పార్టీ అగ్రనాయకులు వెంటనే ఏదో ఒక సమస్యను సిద్ధంచేసి దానిని తొలగిస్తారు జీవితాన్ని ఆనందించడానికి అవసరమైన వినోదాన్ని వారు అవిధంగా సమకూరుస్తున్నారు. సామాన్యుని కష్టాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. జీవితం దుర్భరమైనప్పుడు ప్రజల దృష్టిని యుక్తిగా మరోవైపు పునకుత్రిప్పుతారు. మనపాలకవర్గం మనదృష్టిని యథార్థంనుండి తప్పించి, అందమైన కాగితంలో చక్కని ప్యాకెట్ కటి మనకు ఒక సమస్యను బహూకరిస్తారు. సామాన్య ప్రజలకు దానితో నిమిత్తం లేకపోవచ్చు. అయినప్పటికీ సాధారణంగా అంతా దానిగురించిన ఆలోచనలో చిక్కుపడిపోయి వేడెక్కుతుంటారు. అది ఉత్తేజంకలిగించే పానీయంలాగా. లేదా మత్తుమందులాగా పనిచేసి దైనందిన సమస్యలను మరిపింపజేస్తుంది. ఆమేరకు పాలకవర్గం యుక్తి ఫలించినట్లే

సాంగ్లీలో జరిగే కాంగ్రెస్ మహాసభలకు అధ్యక్షత వహించే కొత్త కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక సమస్యను జీవితంలో కనీవినీ ఎరుగనంత చిక్కయిన సమస్యగా మార్చివేశారు దేశభవిష్యత్తు అంతా ఈ సమస్యతోనే ముడిపడి ఉన్నదనే భావం కలిగిస్తున్నారు నిజానికికాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరైనా పార్టీ అంతరంగిక వ్యవహారాలలోతప్ప దేశానికి ఆయన చేయగలిగిన దేమీలేదు.

అయినప్పటికీ అనేక కారణాలవల్ల ఈ విషయాన్ని కొండంతచేసి చూపుతున్నారు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్న సమాచారాన్నిబట్టి శ్రీ కామరాజ్‌గారు మళ్ళీ కాంగ్రెస్ అధ్యక్షుడు అయే అవకాశాలు చాలా స్వల్పం. పోటీకి శ్రీ కామరాజ్ కొనసాగడం అంతగా ఇష్టంలేదు ఉభయుల శ్రేయోభిలాషులైన మిత్రులు కొందరు ఎంత ప్రయత్నించినప్పటికీ కేంద్ర ప్రభుత్వాధినేతకు, పార్టీ అధిపతికి మధ్య "పచ్చన్న యుద్ధం" సమసిపోవడం లేదు. "సంధి"కుదిరే అవకాశాలు ఇంకా కనిపించడంలేదు.

ప్రభుత్వంలోనే కాక పార్టీలో సైతం శ్రీమతి గాంధీ తమ అధికారాన్ని బలపరచుకోవాలని సంకల్పించుకున్నారు

ఇప్పుడు కాంగెస్ పీఠానికి పోటీ చేయదలచినట్టు శ్రీ గుల్జారీలాల్ నందా. శ్రీ ఎస్. కె. పాటిల్ బహిరంగంగా ప్రకటించుకున్నారు వీరిలో శ్రీ నందా ప్రధానమంత్రి అభ్యర్థి అని తెలుసుకోవడానికి పెద్ద ప్రయత్నం అక్కరలేదు. ఇటీవలి పరాజయాలు తిరోగమనాల తర్వాత కూడా శ్రీ కామరాజ్ అంతిమ పోరాటం కొనసాగించడానికే నిర్ణయించుకున్నట్టున్నారు అందుకే పార్టీలో గటివాడుగా పేరు మోసిన శ్రీ పాటిల్‌ను తమ అభ్యర్థిగా పెట్టుకున్నారు

పోటీ తప్పదని. ఎవ్వరూ చెప్పలేరు శ్రీ నందాగారికి పార్టీలో స్వంత బలమేమీలేదు. ఆయనపూర్తిగా ప్రధాని అందజేసే బలంపైనే ఆధారపడవలసి వస్తుంది. ఒక వేళ గెలిచినప్పటికీ ప్రధాని రాజకీయాలంబనలేనిదే ఆయన నిలవ లేడు. ప్రధానికి కావలసినది కూడా అదే

కాని శ్రీపాటిల్ గనుక గెలిచినట్లయితే ఆయనను అదుపులో పెటడం అసాధ్యం.

ఢిల్లీలో ఇరు పక్షాల వారు తమ బలగాన్ని కూడ గట్టుకోవడం అప్పుడే ప్రారంభించారు ప్రధాన మంత్రి చాలా చాకచక్యంగా తమ తురుపులను ఉపయోగిస్తున్నారు. ఏమైనా పాటుకు ఏ మాత్రం తా విన్వడం లేదు అధికారం ఆమె చేతులలో ఉన్నది గనుక ఆమె మాట బాగానే చెల్లుబడి అవుతున్నది. ఆమె ప్రాపకం సంపాదించడానికి తాపత్రయపడేవారు ఎందరో ఉంటారు ఆ మేరకు శ్రీ కామరాజ్‌పై ఆమెదే పై చేయిగాఉన్నది. శ్రీ కామరాజ్ నిస్సహాయ స్థితిలో ఉన్నారు

కాని ముఖ్యమైన విషయమేమిటంటే దేశానికి స్వాతంత్ర్యం లభించి ఇరవై సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా కాంగ్రెస్‌పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వ పక్షానికీమధ్య ఎటువంటి సంబంధాలు ఉండాలో నిర్ణయం కాలేదు ఆ సంస్థలో అదే మౌలికమైన బలహీనత (సందర్భాన్నిబటి శక్తి అన్నా సరే). సమస్యలన్నీ వ్యక్తులనుబట్టి నిర్ణయమైపోతున్నాయి ఫలితంగా పార్టీకి అపకీర్తి వస్తున్నది. ఆరోగ్యవంతమైన ప్రజాస్వామిక సంప్రదాయాలంటే ఏటి దేవకి? అధికార ప్రాబల్యం కోసం జరిగే పోరాటంలో అన్నీ అదృశ్యమైపోతాయి.

ఈ ఇరువురు మహానుభావులలో ఎవరు గెలిచినా దేశానికి కలిగే ప్రయోజనమేమీలేదు. ఎవరు గెలిచినా ప్రజాస్వామ్యం పునాదులను దృఢతరం చేయలేరు.

సరిహద్దులలో సైనికుల పహరా

సరిహద్దులలో చిన్న చిన్న కొండలలో నెలకొనివున్న పెనాంగ్ వరస్సు, స్వచ్ఛమైనజలాలతో తొణికిసలాడుతూ, ప్రశాంతతను వెదజల్లుతున్నది. ఆ పరిసర ప్రాంతమంతా శాంతి సౌఖ్యాలకు నిలయంగావున్నది పెనాంగ్ సరస్సు ప్రాంతాన్ని దర్శించి నపుడు నాకు కనిపించిన దృశ్యమది వేసవికాలంలో నేను అక్కడకు వెళ్లాను శీతాకాలంలో కొండలపై పేరుకుపోయినమంచు. వెచ్చనిసూర్యకాంతులకు కరిగిపోయింది కొండ శిఖరాల నుంచి జారి మెల్లగా సరోజలాలలో ప్రవేశించిన మంచుముద్దలకాంతులతో ఆ నీటి రంగు కూడా మారుతూఅపరిమిత వివిధ రంగులలో కనిపిస్తూ నేత్రానందాన్ని కలిగిస్తున్నది నునుపైన కొనలతో పచ్చని వంపులతోఅకొండలుకూడాఎంతో ఆహ్లాదకరంగా కనిపించాయి అదృశ్యాన్నివర్ణించటానికి మాటలే చాలవేమో.

ఈసౌందర్యాన్ని వర్ణిస్తూ, లడఖ్‌లో గస్తీ విధులు నిర్వహించే సైనికుల అధికారి మేజర్ లింబు కొద్ది రోజుల క్రిందట ఆ ప్రాంతలో గస్తీ విధులు నిర్వహించటానికి వెళ్ళిన ఒక సైనిక బృందాన్ని గురించి చెప్పాడు నేను సరోవర ప్రాంతాన్ని దర్శించిన సందర్భలో మేజర్ లింబు నా వెంటవున్నారు.

అది శీతాకాలం కాకపోవటంతో, ఆ సైనిక బృందం శీతాకాల పరిస్థితులకు తట్టుకోటానికి తగు యేర్పాట్లు చేసుకోలేదు. వారం రోజులయింది. నదిరోజులు గడిచాయి అయినా ఆ బృందం సైనిక స్థావరానికి చేరుకోలేదు. గస్తీ విధులు నిర్వహించటానికి వెళ్ళిన ప్రాంతమంతా ఎత్తైన కొండలు మధ్యలో కాలిబాటలు కనుక వారు ఎంతో దూరం ప్రయాణం చేయవలసి వుండటంతో సరకులు మోయటానికి అవసరమైన వాటిని ప్రయాణం చేయటానికి వారుపొట్టి గుర్రాలను తమవెంట తీసుకుపోయారు ఆ ప్రాంతంలో బరువులు మోయటానికి యాక్ జంతువులను కూడా ఉపయోగిస్తారు. ఆ ప్రాంతంలో ప్రయాణాలకు యాక్ జంతువులు. బరువులు మోయటానికి మాత్రమే కాకుండా ఇతర రకాల అనేక విధాలుగా కూడా ఉపయోగపడుతాయి

గస్తీవిధులు నిర్వహించటానికివెళ్ళిన ఆ బృందం రెండు రోజులు ప్రయాణం సాగించేటప్పటికి. వాతావరణ పరిస్థితులలో అకస్మాత్తుగా పెద్దమార్పువచ్చింది పాయంకాలంవేళ కన్నుపొడుచుకున్నా కనిపించకుండా మంచువర్షం పడనారంభించింది.

వారి ప్రయాణం కుంటుబడింది అడుగు ముందుకు వేయటం దుర్లభమని తోచగా, వారు అక్కడే గుడారాలు యేర్పాటు చేసుకోవాలని నిశ్చయించారు. వారు ఒక కనుమకు దగ్గరలో వుండగా ఈ నిర్ణయం జరిగింది. ఎముకలుకొరికే చల్లని గాలి ఆ కనుమగుండా రివ్వున వీస్తున్నది. ఆ గాలికి వారి తమ నచ్చిలను కూడా విప్పలేకపోయారు గుడారాలు వేయటానికి ప్రయత్నించినా, ఆ గాలికి అవి నిలిచేవి కావేమో. ఆ రాత్రి మంచుతో నిండిపోయింది

అట్టిస్థితిలో అడుగు ముందుకు వేయటం రెండు చేతులా ప్రమాదాన్ని ఆహ్వానించడమే అవుతుంది. కాబట్టి వారు అక్కడే వుండిపోయారు.

ఇట్టి సందర్భాలలోనే యాక్ జంతువు ఉపయోగం తెలుస్తుంది. వారు గాలికి ఎదురుగా వాటిని నిలబెట్టారు ప్రక్కనే వాటిని ఆనుకొని వారు నుంచున్నారు. రాత్రిపూట "స్లీపింగ్ బాగ్స్"లో ప్రవేశించి పడుకున్నారు.

ఆ తర్వాత వరుసగా మూడురోజులు రాత్రి పగళ్ళు మంచుగాలి వీచింది. వారికి వంట చేసుకోటానికి వీలుకాలేదు వండుకోకుండా వచ్చి వాటినే వారు భుజించారు. బతికిబయట పడతామా? లేదా? అన్న భయంకూడా వారికి యేర్పడింది రేషన్స్ క్రమక్రమ గా తగ్గిపోతున్నాయి. ఎలాగైనా తప్పించుకు బయటపడక తప్పదు.

కాలుగోరోజుఉదయం వాతావరణం కొంతవరకు ప్రశాంతంగావుంది. గాలి తీవ్రత తగ్గింది. సింహగర్జనలుచేస్తూ వీచినగాలి పిల్లి కూతలు కూస్తున్నది. ఆకాశంలో మబ్బులు విచ్చిపోతున్నాయి జీవితంపై ఆశ ఉదయాలలో మెల్లమెల్లగా ఆశలు రేకెత్తుతున్నాయి. వారు తిరిగి ప్రయాణం ప్రారంభించారు. అడుగులు లెక్కపెట్టుకుంటూ ఆ బృందం ముందుకు వెళ్తున్నది. మంచుమీద కాళ్లు జారుతున్నాయి. రోజంతా ప్రయాణం చేశారు. చాలా కొదిదూరం మాత్రం వెళ్ళ గలిగారు.

ఇతలోకి అక్కడ వారికి కొన్ని అడవి మేకలు కనిపించాయి. వాటిలో ఉత్సాహం వెల్లివిరిసింది

ఆకలి దహించుకుపోతున్నది. వారిలో ఒకరు రైఫిల్ తీసుకుని వాటిని వేటాడటానికి వెళారు. ఒక మేకను చంపిఈడ్చుకొచ్చారు. నిప్పు వెలిగించారు ఆ మేకమాంసం ఉడకబెట్టుకొని, ఇంత ఉప్పుచల్లుకుని. తృప్తిగా అందరూ కడుపునిండా భుజించారు.

ఆ తర్వాత రెండు రోజులు ప్రయాణం కొనసాగింది తమ వెంటతీసుకొని వెళ్లిన పొట్టి గుర్రం ఒకటి వారికి కనిపించలేదు అది వారివెంట మెల్లిగా వస్తూ నేవుంది. ఇంతలోకి ఆ మంచులో కాలుజారి ఒక గోతిలోపడింది. చప్పుడు కూడా లేదు. మూలుగైనా వినిపించలేదు.

చివరకు తొమ్మిదిరోజుల తర్వాత వారు తమ స్థావరానికి తిరిగి చేరుకోగలిగారు ఎంతోదూరం ప్రయాణంచేశారు మధ్యలో వారికి ఒక గ్రామం కనిపించింది గ్రామస్థులు వారియెడల గొప్ప ఆదరాభిమానాలు ప్రదర్శించారు. ఆరాత్రి వారు అక్కడ గడిపారు

ఈ కథ తా విన్నతర్వాత నేను కొండలన్నిటిని ఒక్క సారి కలయ చూచాను "మేజర్ చెప్పింది నమ్మడం లేదా?" అని అవినవ్వుతూనమ్మ ప్రశ్నిస్తున్నట్టుగా నాకు తోచింది.

కెప్టెన్ పి. జె. ప్రసాద

త్వరలో అసెంబ్లీ సమావేశంఏర్పాటుకు ధర్మవీర అభ్యర్థన

కలకత్తా, నవంబర్ 15 (పి.టి.ఐ)

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేయవలసినదిగా ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీని గవర్నర్ శ్రీ ధర్మవీర వేడుస్వయంగా కోరారు

రాజభవన్‌లో నేటిఉదయం ముఖ్యమంత్రితో అరగంటసేపు సమావేశమైనప్పుడు ఆయన పైవిధంగా కోరారు.

ఈ నెల 28వ తేదీనే అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలనే వైఖరిని గవర్నర్ మార్చుకున్నట్టు తెలుస్తున్నది

ఈ నెల 17వ తేదీన మంత్రి వర్గం సమావేశమై ఆఅభ్యర్థనను పరిశీలిస్తుందనీ ఆతరువాత తమ నిర్ణయాన్ని తెలియపరుస్తామనీ గవర్నర్‌కుచెప్పినట్టు పత్రికావిలేఖరుల గోష్ఠిలో శ్రీ ముఖర్జీ ప్రకటించారు.

డిసెంబర్ 18వ తేదీన అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని లోగడ మంత్రివర్గం నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే.

డిసెంబరు 18న తేదీకి పూర్వమే అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటుచేయాలని గవర్నర్ చెప్పినట్టు ఆయన తెలిపారు. మరి ఏ తేదీన ఏర్పాటు చేయాలని సూచించారనే ప్రశ్నలకు శ్రీ ముఖర్జీ స్పష్టంగా సమాధానం చెప్పకుండా దాటివేసారు. అయితే ఈ నెల ఆఖరు వారం కానీ డిసెంబరు మొదటి వారంలో కానీ కావచ్చని శ్రీ ముఖర్జీ చెప్పారు.

ఆ విషయంలో ఇతర మంత్రులకు నచ్చచెప్ప వలసినదని కూడా ఆయనను గవర్నర్ కోరారు.

గవర్నర్ ఏమీ పట్టు పట్టినట్టుగా కనిపించలేదుపైపెచు తోడ్పాటువైఖరి కనిపించింది అవలు సంభాషణకూడా స్నేహపూరిత వాతావరణంలో సాగింది ఆయన ఏ విధమైన ఒత్తిడి కూడా తీసుకురాలేదని శ్రీ ముఖర్జీ చెప్పారు.

కాంతిభద్రతల విషయంఅసలు ప్రస్తావనకేరాలేదని కూడా ఆయన చెప్పారు.

గవర్నర్ రేపు తమ స్వంత పని మీద ఢిల్లీ వెళుతున్నారు మంత్రివర్గ నిర్ణయాన్ని ఆయన తిరిగి వచ్చాక 17వ తేదీ రాత్రి తెలుపుతామని శ్రీ ముఖర్జీ చెప్పారు.

శ్రీ ముఖర్జీ రాజ్‌భవన్‌కు వెళ్ళడానికి చాలాముందుగా అధికసంఖ్యలో ప్రజలు వచ్చి అక్కడ వేచి ఉన్నారు. సమావేశానంతరం ఆయన బయటకు రాగానే చర్చల ధోరణి గురించి తెలుసుకొనడానికి ఆయన చుట్టుముట్టారు. అప్పుడు శ్రీ ముఖర్జీ ప్రసంగించగానే "అజయ్ ముఖర్జీకి జై"అని నినాదాలు చేస్తూ హర్షం ప్రకటించి ఆ ప్రజలుతమ దారిన తాము వెళ్ళారు.

కార్మిక సలహాబోర్డు

హైదరాబాద్ నవంబర్ 15

ఆంధ్రప్రదేశ్ దుకాణాల ఉద్యోగ సమాఖ్య కార్యదర్శి శ్రీ డి. వెంకటేశమును కార్మిక సలహాబోర్డులో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వం ప్రకటించినది.

విదేశీ సహాయం

(1వ పేజీ తరువాయి)

ఈ విషయాలు తెలియజేస్తున్నప్పుడు భారత ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ గోవిందన్ నాయర్ కూడా అక్కడ ఉన్నారు.

ఆశాజనకంగా ఉన్న భారత ఆర్థిక పరిస్థితిని సహాయక దేశాలకు తెలియజేశామని శ్రీ నాయర్ చెప్పారు. పారిశ్రామిక రంగలో కూడా పెరుగుదల ఉన్నట్టు ఆయన వివరించారు.

రాయిటర్ వార్తాసంస్థ ఇంకాదిగువ వివరాలు తెలియజేస్తున్నది.

భారత ప్రభుత్వం 60లక్షల టన్నుల మేరకు ధాన్యం అదనపు నిల్వలను ఏర్పాటు చేసుకోనగలదని కార్జివ ప్రకటించారు.

1968 ఏప్రిల్ నెలారంభం నుండి ప్రారంభం కాగల భారత ఆర్థికసంవత్సరంలో విదేశ సహాయావసరాలను గురించి సమావేశం పరిశీలించినది.

"ప్రపంచ బ్యాంకు రూపొందించిన వివరణల ప్రకారం ప్రాజెక్టేతర కార్యక్రమాలకు కావలసిన మొత్తాలు ఇంకా ఎక్కువ లభించవచ్చునని సభ్యులు అభిప్రాయపడుతున్నారు. గతం లోకంటే ఇప్పుడు మరింతగా ప్రాజెక్టు కార్యక్రమాలకు సహాయం అవసరమవుతుందని కూడా సభ్యులు గుర్తించారు" అని ప్రకటనలో ఉన్నది.

సహాయక దేశాల సంస్థ తిరిగి మార్చి నెలలో సమావేశమౌతుంది.

భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఎకనామిక్ సెక్రటరీఐన శ్రీ గోవిందన్ నాయర్ ఇండియా ఆర్థిక విధానాలను స్థూలంగా వివరించారు

ఆహార పరిస్థితిని గురించి ఆహార వ్యవసాయశాఖలమంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ బి. శివరామన్, ఎగుమతులను గురించి వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ వివరించారు.

ఇండియా చెల్లించవలసిన 41 కోట్ల డాలర్ల మొత్తాన్ని వాయిదా వేయవలసిందిగా లోగడ విజ్ఞప్తి చేయడం జరిగింది. మార్చిలో సమావేశమైనప్పుడు సహాయక దేశాల సంస్థ ఈ విషయం పరిశీలిస్తుంది.

బీహార్‌లో రాగికర్మాగార నిర్మాణానికి యత్నాలు

లండన్, నవంబరు 15

బీహార్‌లోని ఘాట్ సిలాలో 23 లక్షల పౌండ్ల ఖర్చుతో రాగి కర్మాగారాన్ని పవర్ గాస్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్మించనుంది.

డేవి-అష్‌మోర్ గ్రూప్ సంస్థలలో పవర్ గాస్ కార్పొరేషన్ ఒకటి బొంబాయిలో తన అనుబంధ కర్మాగారం పవర్ గాస్ "స్మెల్టర్" యంత్రాన్ని డేవి అష్‌మోర్ నిర్మించనుంది నిర్మాణం 1970లో పూర్తవుతుంది ఘాట్ సిలా కర్మాగారంలో పాలుకు 16,000 టన్నుల రాగి తయారవుతుంది. లోహాన్ని కరిగించి, శుద్ధిచేసే మామూలు పద్ధతిలోకాక ప్లాష్ స్మెల్టింగ్ పద్ధతిలో యీ కర్మాగారంలో రాగి తయారవుతుంది. ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది కర్మాగారం నిర్మాణానికి అవసరమయిన పెట్టుబడిని కామన్ వెల్త్ డెవలప్‌మెంట్ పైనాన్సింగ్ కం పెనీ భారత పారిశ్రామిక పెట్టుబడి ఇచ్చినవి పెట్టుబడి ఖర్చులో 'రూపాయి' కరెన్సీలో కొంత భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు, భారత జీవితభీమా వాణిజ్యసంస్థ లభింపజేయనున్నవి.

విజిక్లబ్ ఆటల పోటీలు

హైదరాబాద్, నవంబరు 15

ఇటీవల విజ్జిక్లబ్ వారు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానోత్సవం నెహ్రూ జయంత్యుత్సవం సందర్భంగా నిన్న జరిగింది. శ్రీ ఎమ్. ఎమ్. హాషిమ్ ఎమ్. ఎల్. ఏ. సభకు అధ్యక్షత వహించి బహుమతుల ప్రదానం చేశారు. ఆ తర్వాత సాంస్కృతిక కార్యక్రమం జరిగింది.

విజ్జిక్లబ్ కార్యదర్శి శ్రీ ఎన్ పాయిబాధ్ వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ఈ క్రింద పేర్కొన్న వారు వివిధ ఆటల పోటీలలో గెలుపొందారు.

బాల్ బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో విన్నర్ పి ప్రహ్లాదబాబు; రన్నర్ ప్రేమ్‌రాజ్; డబుల్స్‌లో విన్నర్స్ శ్రీకృష్ణ బృందం; రన్నర్స్ నాగార్జున సాగర్ ఇంజనీరింగ్ కాలేజీ బృందం; ఫైనల్స్‌లో విన్నర్స్ ప్రహ్లాద్ జట్టు రన్నర్స్ ప్రేమ్‌రాజ్ జట్టు.

క్యారమ్స్ సింగిల్స్‌లో విన్నర్ చిన్నబాబు; రన్నర్ యాదగిరి; డబుల్స్‌లో విన్నర్స్ మహదేవ్ శాస్త్రి కృష్ణారావు రన్నర్స్ నందకుమార్ ముకుంద

చదరంగలో విన్నర్ ఉమామహేశ్వర్ రావు. రన్నర్ నందకుమార్.

క్రికెట్‌లో విన్నర్స్ విజయనగర్ కాలనీ క్రికెట్ క్లబ్. రన్నర్స్ మలక్‌పేట్ క్రికెట్ క్లబ్ రింగ్ టెన్నిస్ సింగిల్స్‌లో విన్నర్ పి. ప్రహ్లాద్ డబుల్స్‌లో విన్నర్స్ కృష్ణ బృందం.

వియత్నామ్ యుద్ధానికి అమెరికాలోని గుత్తవ్యాపారులేకారణం

సమితి సంఘ సమావేశంలో రష్యా విమర్శ

ఐక్యరాజ్యసమితి, నవంబరు 15 (రాయిటర్)

వియత్నామ్‌పై దురాక్రమణకూ, క్రూరమైన దాడికీ అమెరికా గుత్తవ్యాపారులే కారణమని సోవియట్ యూనియన్ విమర్శించింది.

బందిపోటుల దారిదోపిడీవలె వలస దేశాల ప్రజలసంపదను పశ్చిమరాజ్యాలను కొల్లగొడుతున్నాయని సమితి ధర్మకర్తృత్వ సంఘ సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ సోవియట్ ప్రతినిధి మెరోజోవ్ విమర్శించారు అమెరికా బ్రిటన్ పశ్చిమజర్మనీ, ఆస్ట్రేలియా, బెల్జియం పోర్చుగల్, దక్షిణాఫ్రికాలు బందిపోటు దొంగలవలె వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు

వలసప్రాంతాల ప్రజల విమోచనకు విదేశ ఆర్థిక శక్తులే అడ్డంగా ఉన్నాయనే అంశంపై ఆ సంఘం పరిశీలన జరిపిన సందర్భంలో సోవియట్ ప్రతినిధి ప్రసంగిస్తూ పై విధంగా విమర్శించారు.

పశ్చిమరాజ్యాలకు ముఖ్యముగా అమెరికా, బ్రిటిష్ గుత్తపెట్టుబడులు లేకపోతే దక్షిణాఫ్రికాలో శ్వేతజాతి దురహంకార ప్రభుత్వం ఒక్క క్షణం కూడా నిలవజాలదని ఆయన అన్నారు

1964వ సంవత్సరంలో పెట్టుబడిదారి దేశాలకుచెందిన 76 పారిశ్రామిక సంస్థలు ఉన్నాయనీ వాటిలో ఒక్కొక్కదానికి సంవత్సరాదాయం వందకోట్ల డాలర్ల వరకు ఉన్నదనీ ఆలాభాలలో అధికభాగం వలసప్రాంతాల ప్రజలను దోచుకోగా లభించినదేనని ఆయన అన్నారు.

పోలీసుల గురుతర బాధ్యతలు

ఆదిలాబాద్ జిల్లా న్యాయమూర్తి శ్రీ వెంకటరత్నం వివరణ

ఆదిలాబాద్, నవంబర్ 15

లాకౌట్లు ఘెరావులు. బంద్ ఉద్యమాల దృష్ట్యా ఈనాడు పోలీసుల బాధ్యతలు ఇనుమడించినవని జిల్లా జడ్జి శ్రీ కె. వెంకటరత్నంగత 11వ తేదీన ఇక్కడ జిల్లా పోలీసు క్రీడోత్సవాల సందర్భంగా అన్నారు,

క్రీడోత్సవాలకు శ్రీ వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

ఆదిలాబాద్ పోలీస్ క్రీడాకారులను శ్రీ వెంకటరత్నం అభినందించారు.

పోలీస్ సూపరింటెండెంటు శ్రీ తుల్జారాజ్ ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు

ఆదిలాబాద్ జిల్లా శ్రీ ప్రజలలో క్రమశిక్షణ ప్రశంసనీయమని శ్రీ వెంకటరత్నం తన ప్రసంగంలో అన్నారు

శ్రీమతి తుల్జారాజ్ బహుమతులను ప్రదానం చేసారు

పోలీస్ డిప్యూటీ సూపరింటెంటు శ్రీ ఎమ్. వెంకటరత్నం వందన సమర్పణ చేసారు.

రైతులకు ఉచితంగా బంజర్ల పంపిణీ

వ్యవసాయ కార్మికసంఘం విజ్ఞప్తి

విజయవాడ, నవంబర్ 15

సేద్యం చేసుకునే రైతులకు భూములు ఉచితంగా కేటాయించాలని ఇటీవల ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది

ప్రభుత్వం భూములను మజూరు చేస్తున్న విధానాన్ని కార్యవర్గం విమర్శించినది

వ్యవసాయ కార్మికులకనీస వేతనాన్ని మూడు రూపాయలుగా నిర్ణయించాలని ఒక తీర్మానంలో కోరారు

ఈ తీర్మానాన్ని సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావు ప్రకటించారు. పంటల కాలంలో కనీస వేతనానికై పోరాటం సాగించాలని తీర్మానంలో ఉద్బోధించారు.

ప్రభుత్వానికి ఈ విషయాలను వివరించి విజ్ఞప్తి చేయడానికై ఒక ప్రతినిధి వర్గాన్ని పంపడానికి సమావేశం నిశ్చయించినది.

భద్రాచలంలో బాలల దినోత్సవం

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం నవంబర్ 15

స్థానికంగాయున్న అన్ని పాఠశాలలలోను, నెహ్రూ జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా వైభవంగా జరుపుకున్నారు.

అన్ని పాఠశాలలలో జరిగినవిద్యార్థి బాలల సమావేశాల్లో బాలల దిన ముఖోద్దేశాన్ని, ప్రాముఖ్యతను తెలియజేశారు.

బాలబాలికలకు అన్నిచోట్ల ఆటల పోటీలు జరిపించారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

జనవాణి

ఆదిలాబాదు లైబ్రరీ భవనం

ఆర్యా,

ఇక్కడ మూడు గ్రంథాలయాలు ఉన్నాయి. దిన వారపత్రికలు చదవటానికి మున్సిపల్ లైబ్రరీకి ఎక్కువగా పాఠకులు వస్తుంటారు. కాని ఈ లైబ్రరిలో కూర్చోటానికి తగిన ఫర్నిచర్ గాని స్థలంకానిలేదు. ఇంతకు పూర్వం ఉన్న మూడుగదులలో ఒకగదిని ఆఫీసు పని కొరకు కొన్ని నెలలనుండి ఆఫీసు వాళ్ళు ఉపయోగిస్తున్నారు.

ఉన్న రెండు గదులు పేపర్లు ఉంచడానికి కూర్చోడానికి చాలడంలేదు. మున్సిపల్ అధికారులు గ్రంథాలయం కొరకు ప్రత్యేకంగా మున్సిపల్ పార్కులో చిన్నభవనం నిర్మించవలసినదిగా కోరుచున్నారు.

రోహిణి

ఆదిలాబాదు

సంగారెడ్డిలో పార్కు ఆవశ్యకత

ఆర్యా,

ఇరవై వేలకు పైగా జనాభా గలిగి మెదక్ జిల్లాకు కేంద్రమైన సంగారెడ్డిలో ఒక్క పార్కు కూడా లేదు కొన్ని సంవత్సరాలకు పూర్వం జిల్లా కలెక్టర్ శ్రీ కపూర్ ఒక పార్కును స్థాపించారు కాని మునిసిపాలిటీ కార్యకర్తల అలక్ష్యం వలన పార్కు లేకుండా పోయినది. ఇక్కడ పార్కు లేక పోవటం వలన స్థానిక ప్రజలకూబయటి గ్రామాల నుండి వచ్చిన వారికి కొరతగా కనిపిస్తున్నది. పై అధికారులు ఈ విషయాన్ని దృష్టియందుచుకొని పార్కును వెంటనే నెలకొల్ప గలరని ఆశిస్తున్నాము.

బి విజయకుమార్

ఎమ్ దత్తయ్య

సంగారెడ్డి

మేడ్చల్‌లో చక్కెర కొరత

ఆర్యా!

పదివేల జనాభాగల మేడ్చల్ గ్రామంలో చక్కర లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇంత జనాభాగల తాలూకాకు 80 బస్తాల చక్కెర మాత్రమే వస్తున్నదని అధికారులు అంటున్నారు.

బ్లాక్ మార్కెట్‌లో కిలో 6 రూపాయలకు కావలసినంత దొరుకుతున్నది. ఈ మధ్య తాలూకా ఆఫీసు వారు కార్డులు సంపిణీచేశారు. కాని వాటివల్ల కూడా ప్రయోజనం లేకుండాపోయింది నెలకు పదిహేను మందిగల కుటుంబాలకు నెలకు ఒకటిన్నర లేక రెండు కిలోల చక్కెర ఇస్తున్నారు. కోటాను ఎక్కువచేసి ప్రజలకు సక్రమంగా పంపిణీ జరిగేటట్టు చూడవలసిందని ప్రభుత్వాధికారులను కోరుచున్నారు.

సి. మెట్టారెడ్డి.

మేడ్చల్.

కోరుట్ల-వేములవాడ రోడ్డు నిర్మాణం

ఆర్యా,

మెటుపల్లి సమితిలో కోరుట్ల నుండి వేములవాడకు ఒక టి.ఆర్.సి. రోడ్డు మంజూరై ఇప్పటికి దాదాపు 7 సంవత్సరాలైనది. కానీ ఇంతవరకూ మట్టి కూడా పోయలేదు. వంతెనల నిర్మాణం కూడా జరగలేదు. వివిధ గ్రామాలలో రోడ్డు వేసే పనిని ఆయా గ్రామాల పంచాయతీలకు అప్పగించడంకూడా ఈ విలంబనానికికారణమేమోనని పిస్తున్నది ఈజాప్యంవల్ల ప్రజలకు ఎంతో ఇబ్బంది కలుగుచున్నది కాబట్టి జిల్లాపరిషత్ అధికారులు శ్రద్ధతీసుకుని ఈసంవత్సరం కనీసం మట్టిరోడ్డువంతెనల నిర్మాణకార్యక్రమాన్ని పూర్తిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

సి. హెచ్. జల్పత్‌రావు

కథలాపూరం

ఉపాధ్యాయుల వేతనాలు

ఆర్యా,

దీపావళి పండుగకు జీతాలుముట్టేట్టు చూసే నిమిత్తం గత నెల 30వ తేదీనే వేతనాలు చెల్లించవలసినదిగా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. నిజామాబాద్ జిల్లా బాన్సువాడ సమితి అధికారులు మాత్రం వాటిని పాటించక ఉపాధ్యాయులను అనవసరమైన ఇబ్బందులకు గురిచేసారు. ఉపాధ్యాయుల తరఫున అధికారులవద్దకు వెళ్ళి విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోయింది. ఇతరశాఖల ఉద్యోగులకు మాత్రం 30వ తేదీనే జీతాలుముట్టాయి. ఈ పక్షపాతవైఖరి గర్హనీయం

టి. నారాయణ.

బాన్సువాడశాఖ ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి

బాన్సువాడ.

సంగారెడ్డిలో ఫైర్ స్టేషన్

ఆర్యా

మెదక్ జిల్లాకు ముఖ్యపట్టణమయిన సంగారెడ్డిలో ఎన్నోమార్లు అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి గత సంవత్సరం అగ్నిప్రమాదంవల్ల బాలుడు మరణించాడు గతపక్షంలో మాంజీరా వద్ద ఎన్నోపూరిగుడిసెలు దగ్ధమయినాయి. సమయానికి ఫైర్ ఇంజను రానందువల్ల అతనష్టం వాటిల్లినది. అదేమాదిరిగా బస్‌స్టాండ్ దగ్గర "గడ్డివాము" దగ్ధమై పోగానే గ్రామ ప్రజలు నానా యాతనలుపడి దానిని ఆరికట్టగలిగారు. ఫైర్ ఇంజను మాత్రం ఇది తా పూర్తైయిన తరువాత రాగలిగాయి ఇలా అగ్నిప్రమాదాలు సంభవిస్తుంటే గ్రామప్రజల దుస్థితి ఊహించలేము కాబట్టి ప్రభుత్వాధికారులుఫైర్ స్టేషన్‌ను సంగారెడ్డిలో నెలకొల్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆర్. గోపాల్ కిషన్

సంగారెడ్డి మరిముగ్గురు

నిజామాబాద్‌లో సూపర్ బజార్ ఆవశ్యకత

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్నిజిల్లా కేంద్రాలలో సూపర్ బజారులు పెలకొల్పుతున్నారు కాని నిజామాబాద్ విషయము ప్రభుత్వ దృష్టిలోకి ఇంతవరకు రాలేదు అన్నిరంగాలలోనూ ముందంజ వేస్తున్న నిజామాబాద్ లో కూడా సూపర్ బజార్ ఏర్పాటుచేయడం మంచిది.

దుకాణాలలో ధరలు పెరిగి ఎవరికీ వస్తువులు దొరకని పరిస్థితి. ధరల దుకాణాలలో కావలసిన సామాను దొరకదు

కావున నిజామాబాద్ పట్టణంలో సూపర్ బజార్ నెలకొల్పి ఈ పట్టణవాసులకు తగు సదుపాయాలు కల్పించవలెనని రాష్ట్ర ప్రభుత్వ వారిని కోరుతున్నాను.

జి. వి మోహన్ రెడ్డి

పిరీటట నిజామాబాద్ జిల్లా.

స్కూలుఫీజుల హెచ్చింపు

ఆర్యా

తినటానికి తిండిలేక, కట్టుకోవడానికి బట్టలు లేక ఎలాగో స్కూలులో తక్కువగానున్న ఫీజు చెల్లించి చదువు నేర్చుకునే మావంటి పేదవిద్యార్థులకు "గోరుచుట్టుపై రోకటిపోటు" వలె ఫీజులు హెచ్చించి చదువునందు మాకు గల శ్రద్ధను నశింపజేయుచున్న ఈ ప్రభుత్వం మనుష్యులను కనికరించి స్కూలుఫీజును తగ్గించగలదని మా ప్రార్థన.

కె. జి విద్యార్థిబృందం

నిజామాబాద్

భాషా సమస్యపై లోక్‌సభలో ఘర్షణ

న్యూఢిల్లీ, నవంబరు 15 (యు.ఎన్.ఐ) విద్యాకమిషన్ నివేదికపై చర్చ సందర్భంలో లోక్‌సభలో నేడు తిరిగి భాషా సమస్యపై ఘర్షణ చెలరేగింది.

డి.ఎం.కె. సభ్యుడు శ్రీ జి. విశ్వనాథన్ మాట్లాడుతూ హిందీని ఏకైక అధికారభాషగా ప్రవేశపెట్టడంద్వారా హిందీవాదులు హిందీయేతర రాష్ట్రాల ప్రజలపై అధికారం చెలాయించ జూస్తున్నారని, మద్రాస్ ప్రజలు అదేమాత్రం అంగీకరించరని, మద్రాస్ ఉప ఎన్నికవారి ఈ అభిప్రాయాన్ని తెలియజేసిందని అన్నారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ (కాంగ్రెస్) మధ్యవర్తిత్వం: చేసుకొని దక్షిణరాష్ట్రాలకు చెందినవారు అనేకులు హిందీ అధికారభాష కావాలని కోరుతున్నారు. ఉపఎన్నికలో భాషాసమస్యపై తప్పుడు బోధచేశారని కూడా ఆమె అన్నారు.

శ్రీ రబీరాయ్ (ఎస్.ఎస్.పి.) బోధనాభాషను ఇంగ్లీషునుండి ప్రాంతీయ భాషలకు మార్చే విషయంలో ప్రభుత్వం స్థిరనిర్ణయంతో వ్యవహరించాలన్నారు. ఈమార్పుత్వరంగా జరగాలన్నారు

శ్రీ తెన్నేటి విశ్వనాథం (ఇండి) దక్షిణాన ప్రతిఘటన ఉంది కాబట్టి మార్పు విషయంలో త్వరపడటం తగదన్నారు. అందుకు కాలనిర్ణయం వద్దన్నారు.

శ్రీ ఎఫ్.హెచ్. మొహసిన్ (కాం) మాట్లాడుతూ పబ్లిక్ స్కూళ్ళను రద్దు చేయాలన్న విద్యాకమిషన్ సిఫార్సును విమర్శించారు. తమ పిల్లలకు చక్కని విద్యాబుద్ధులు చెప్పించడానికి స్కూలుకైనా పంపించే స్వేచ్ఛ తలిదండ్రులకుండని స్థానిక పాఠశాలల బోధనా స్థాయి పెరిగితే పబ్లిక్‌స్కూళ్ళ కెవరూ పోరని ఆయన అన్నారు.

ప్రాంతీయ భాషలను యూనివర్శిటీ స్థాయి బోధనా భాషలు చేసినట్లయితే దేశం చిన్నాభిన్నం కాగలదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఒక పెద్ద మైనారిటీ ప్రజలు మాట్లాడే ఉర్దూను నిర్లక్ష్యం చేస్తున్నారని, హిందీని అధికార భాష చేసే విషయంలో జాగ్రత్తగా అడుగువేయాలని మొహసిన్ అన్నారు.

గవర్నర్లద్వారా రాజకీయలక్ష్యాల సాధన

(1 వ పేజీ తరువాయి)

పత శ్రేయస్సుకు కృషిచేస్తానని వాదని శ్రీ వాజ్‌పాయి అన్నారు.

శాసన సభ్యుల పార్టీల మార్పిడిని ప్రస్తావిస్తూ, ఆ పద్ధతి ప్రజాస్వామ్యానికి కొత్తగా వాటిల్లిన ప్రమాదమనీ అయితే గత ఇరవై సంవత్సరాలలో కాంగ్రెస్‌పార్టీయే దానిని ప్రోత్సహించినదనీ ఆయన విమర్శించారు.

ఇప్పుడు ఆ సాధనమితో కాంగ్రెస్ కే తెలిసి వచ్చేవరకు ప్రధానీ హోమ్ మంత్రికూడా ఆందోళనచెందిన ఒక నియమావళిని రూపొందించాలంటున్నారని ఆయన చెప్పారు.

రాష్ట్రగవర్నర్ల అధికారాలు చాలా పరిమితమైనవనీ, శాసనసభలను రద్దుచేసే అధికారంకానీ, అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటుచేసే అధికారంకానీ గవర్నర్లకు లేదనే తమ వాదనకు సమర్థనగా ప్రముఖ న్యాయశాస్త్ర వేత్తల అభిప్రాయాలను శ్రీ వాజ్‌పాయ్ ఉదహరించారు.

కాశ్మీర్ లో ఎన్నో ఘటనలు జరుగుతున్నప్పటికీ తమ పార్టీయే అక్కడకూడా అధికారంలో ఉండడం వల్ల కేంద్రం మాట్లాడక కూర్చుందని ఆయన అన్నారు.

ఈ విషయంపై చర్చకు రెండు గంటలు మాత్రమే వ్యవధి ఇస్తున్నట్టు శ్రీ వాజ్‌పాయ్ ప్రసంగానికి పూర్వం డిప్యూటీ స్పీకర్ చెప్పారు. అయితే సభ్యుల అభ్యర్థనపై నాలుగు గంటలకు పొడిగించారు

కాంగ్రెస్ సభ్యుని ఆరోపణ

బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో అల్పసంఖ్యాక ప్రతినిధులతో కూడిన ప్రభుత్వాలకు మద్దతు నివ్వడానికి ఈ తీర్మానం ప్రవేశపెట్టారుతప్ప అంతకు వాటిని ప్రవేశపెట్టే పరిస్థితే లేదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. కె. సేన అన్నారు.

వాస్తవంగా మెజారిటీ కోల్పోయిన ఆ ప్రభుత్వాలను ఇంకా కొనసాగిస్తున్నందుకు ప్రధానిపైన హోమ్ మంత్రిపైన ఆరాష్ట్ర ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు అసెంబ్లీ సమావేశాలు పిలవాలని ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిరాకరించినప్పుడు వాటిని బర్తరఫ్ చేయడ మొకటే మార్గమని ఆయన అన్నారు

ఆయన ప్రసంగానికి ప్రతిపక్షసభ్యులు అంతరాయం కల్పించడ వల్ల వాదోపవాదాలు జరిగాయి

పశ్చిమబెంగాల్‌లో ఐక్యసంఘటన ప్రభుత్వం పతనమైతే రక్తపాతం జరుగుతుందని. అతివాద కమ్యూనిస్టులు బెదరిస్తున్నారని కూడా ఆయన ఆరోపించారు.

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటనలోని కొన్ని పార్టీలు "హితవాక్యం" ను చెవిన పెడుతున్నాయి కాని అతివాద కమ్యూనిస్టులు మాత్రం నానా వారాన్ని ప్రచారం చేస్తూ పోస్టర్లు చిత్రపటాలతో వీధులలో తిరుగుతున్నారని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ మెజారిటీ కోల్పోయినప్పుడు ముఖ్యమంత్రి పదవికి గవర్నర్ పాటించదనే తాను చెప్పానని ఆయన తెలిపారు.

'తంతి తపాలా వారం' సందర్భంగా మేయరు జి.పి.ఓ. సందర్శన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 15

మేయర్ శ్రీ కె. కొండారెడ్డి నేడు అబిడ్స్‌వద్దగల జనరల్ పోస్టాఫీసును సందర్శించి తంతి తపాలాశాఖ ఏవిధంగా పనిచేస్తాయో తెలుసుకున్నారు.

తంతి తపాలా వారం సందర్భంగా కేంద్ర తంతి కార్యాలయాన్ని సందర్శించినందుకు అభినందనలు తెలిపే తంతిని ఆయన అందుకున్నారు.

ఆ స్వయంచాలక విక్రయ యంత్రం దగ్గరకు వెళ్ళి ఒక పోస్టుకార్డుకొన్నారు. కాని ఆ యంత్రం సరిగా పనిచేయనందువల్ల ఆయనకు నాలుగు పైసల చిల్లర తిరిగి రాలేదు.

రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద దానంతట అదే స్టాంపులువేసి రిజిష్టరుచేసిన వస్తువుకు రసీదు ఇచ్చే యంత్రంకూడా పెట్టారు, 164 మంది అధికారులతో 45 మంది నాలుగవ తరగతి ఉద్యోగులతో ఇరవై నాలుగు గంటలు పనిచేసే సార్టింగ్ ఆఫీసులో ఉత్తరాలు ఊళ్ళ వారీగా ఎట్లా వేరుచేసేది ఆయన చూశారు.

జంట నగరాలలోని ఆర్.ఎం.ఎస్ యూనిట్లు రోజూ సుమారు 5 లక్షల ఉత్తరాలు 15 వేల రిజిస్టరు ఉత్తరాలు. 10,000 మనియార్డర్లు, 3,000 పార్శిళ్ళు రవాణాచేస్తాయి

మేయరు తర్వాత ఆర్.ఎం.ఎస్ ఆఫీసునుండి సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసుకు వెళ్ళిచూశారు. అక్కడ ఉద్యోగులకోసం నడక గది. ఫలహారశాల ఏర్పాట్లు ఉన్నాయి.

వాస్తుశాస్త్ర కళాశాల మూసివేత

హైదరాబాద్ నవంబరు 15 (పి టి ఐ) వాస్తుశాస్త్ర కళాశాలను రేపటినుండి మూసివేయాలని ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసినది

విద్యార్థులు సమ్మె చేస్తున్నందున ప్రభుత్వం ఈ చర్య గైకొన్నది.

నగరంలోని వాస్తుశాస్త్ర కళాశాల విద్యార్థులు గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్నారు.

సాంకేతిక కార్యాలయ ఆవరణలోకి కొంత మంది విద్యార్థులు రాళ్ళురువ్వారనీ, భవనానికి కల అద్దం ఒకటి పగిలి పోయినదనీ పోలీసు వర్గాల వారు చెప్పారు.

కార్యాలయ ఆవరణలో ఒక సోఫాకు నిప్పు పెట్టడానికి కూడా వారు యత్నించినట్లు పోలీసులు చెప్పారు.

గత జూన్ నెలలో జరిగిన పరీక్షలో పాఠ్య ప్రణాళికలో లేని అంశాలపై కూడా ప్రశ్నలు వచ్చాయనీ. వాటికి పూర్తిగా మార్కులు వేయాలనీ గ్రేస్ మార్కులు కూడా వేయాలనీ వారు కోరుతున్నారు.

1967 జమాబందీ జరుగనిదే కొత్త శిస్తు వసూలు తగదు

నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు నారాయణరెడ్డి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 15 (ఎ.ఎన్.ఎస్.)

నిజామాబాద్ పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి ఒక ప్రకటన చేస్తూ పూర్వపు అదనపు శిస్తుచట్టాన్ని సుప్రీంకోర్టు రద్దుచేసింది. కాబట్టి గత సంవత్సరం జమా బందీజరుగలేదనీ జమాబందీ జరుగని కారణంగా తెలంగాణ ప్రాంతంలో శిస్తు రెమిషన్, తలఫ్‌మల్ యాజమాన్య హక్కు మొదలైన హక్కులకు సంబంధించిన మ్యుటేషన్ల కేసులు పరిష్కారం కాకుండా ఉండిపోయినాయని గత సంవత్సర జమాబందీ జరిగేదాకా కొత్త చట్టం కింద శిస్తు వసూలు చేయరాదని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టు చైనానే ఇండియా గుర్తింపు

దేశాయ్‌పై వచ్చిన ఆరోపణలను ప్రస్తావిస్తూ ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 15 (పి.టి.ఐ)

కమ్యూనిస్టు చైనానే ప్రభుత్వం గుర్తిస్తుందనీ ఆ విషయంలో ప్రభుత్వ విధానం ఏమీ మారలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

కమ్యూనిస్టు చైనా కోమింటాంగ్ చైనాలలో దేనిని గుర్తించాలనే విషయంపై ఇటీవల విదేశ పర్యటన సందర్భంలో శ్రీ మొరార్జీ దేశాయ్ కొన్ని వ్యాఖ్యానాలు చేశారన్న వార్తల గురించి ప్రకటనచేస్తూ ఆమె పై విధంగా చెప్పారు

ఐక్యరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వం ఇవ్వాలనే వారిలో ముందు నిలిచారా అని వాషింగ్టన్‌లో శ్రీ మొరార్జీని ఒక విలేకరి ప్రశ్నించారనీ గత 15 సంవత్సరాలుగా ఇండియా అదే పని చేస్తున్నట్లు ఆయన సమాధానమిచ్చారని ప్రధాని తెలిపారు.

ఈ పాత ఇండియా తీర్మానం ప్రవేశపెట్టడం లేదు ఎవరైనా దానిపై తీర్మానం ప్రవేశపెడితే తప్పక బలపరుస్తుందని శ్రీ దేశాయ్ చెప్పినట్టు ప్రధాని తెల్పారు.

"అంటే ఐక్యరాజ్యసమితిలో రెండు చైనాలకు ప్రాతినిధ్యం ఉండాలని" అని ఒక విలేకరి శ్రీ దేశాయ్‌ను ప్రశ్నించారు. [illegible] ఆయన [illegible] సమితిలో ప్రతినిధిగా [illegible] దని అడిగారని [illegible] లేదనీ శ్రీ దేశాయ్ [illegible] నట్లు ప్రధాని తెలిపారు.

శ్రీ దేశాయ్ [illegible] గురించి విదేశీ పత్రికలు [illegible] నేదీ కూడా వాస్తవం కాదని ఆమె అన్నారు

అన్నిపార్టీల సభ్యులతో లోహియా స్మారక సమితి

న్యూఢిల్లీ నవంబర్ 15 (యు ఎన్. ఐ)

లోక్‌సభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి అధ్యక్షతన అన్ని పార్టీలతో కలిపి ఏర్పాటుచేయదలచిన లోహియా స్మారక సమితిలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ సభ్యుడుగా ఉండడానికి అంగీకరించారు

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే ఇవాళ ఉదయం శ్రీ కామరాజ్‌ను కలుసుకొని విజ్ఞప్తి చేయగా ఆయన అందుకు సమ్మతించారు.

సాహిత్య ప్రచురణ చర్చాగోష్ఠుల ఏర్పాటు అధ్యయన తరగతుల నిర్వహణద్వారా సోషలిజాన్ని ప్రచారం చేయడానికి స్వర్గీయ డాక్టర్ లోహియా పేర ఒక విద్యా సంస్థను నిర్మించడం ఈ సమితి ఆశయం అన్ని భారతీయ భాషలలోను లోహియా ఉపన్యాసాలను ప్రకటించాలనికూడా స్మారక సమితి సంకల్పిస్తున్నది.

మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేస్తే తీవ్ర ఆందోళనకు బెంగాల్ ఐక్యసంఘటన సన్నాహాలు

కలకత్తా, నవంబర్ 15 (యు ఎన్.ఐ) రాష్ట్ర గవర్నర్ ఈ శనివారంలోగా మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసే పక్షంలో ఆదివారం నాడు రాష్ట్రమంతటా రాకపోకలను స్తంభింపజేయాలని సోమవారంనాడు 24 గంటల సేపు పార్శ్విక హర్తాళ్ జరపాలని ఐక్య సంఘటన నాయకులు, రాష్ట్రీయ సంగ్రామ సమితివారు నిర్ణయించినట్లు ఐక్య సంఘటన వర్గాలద్వారా తెలిసింది.

ఏమ్మెకు పార్శ్విక హర్తాళ్‌కు సన్నాహాలు ప్రారంభించాలని ఐక్య సంఘటన అధిష్ఠానవర్గం నేడు జిల్లా శాఖలకు తాలూకా శాఖలకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసినది.

రాష్ట్ర పరిపాలనా వ్యవహారాలలో కేంద్రప్రభుత్వ జోక్యం రాష్ట్రంలో శాంతిభద్రతలు విచ్ఛిన్నమయినవన్న దుష్ప్రచారంపట్ల నిరసనగా రాష్ట్రమంతటా నిన్నటి నుండి ప్రతిఘటనా వారం జరుపుతున్నారు.

కలకత్తా నగరంలో నేడు ఈసందర్భంలో మూడు వేర్వేరు చోటలలో బహిరంగసభలు ఊరేగింపులు జరిగినవి. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోకూడా ఇదే విధంగా బహిరంగసభలు ఊరేగింపులు జరిగినవి ఈనెల 21వ తేదీ వరకు ఈవిధంగా బహిరంగసభలు ఊరేగింపులు జరుపుతారు

'ప్రజాందోళనను అణచివేయడం అసాధ్యం'

ఎట్టి అవాంతరాన్నయినా ఎదుర్కొనడానికి సిద్ధంకావాలని ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నేడు రాష్ట్రప్రజలకు విజ్ఞప్తి చేసారు.

రష్యాలో అక్టోబర్ మహా విప్లవం 50వ వార్షికోత్సవం సందర్భంగా అతివాద కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ జ్యోతిబాసు రాష్ట్రప్రజలకు పై విధంగా విజ్ఞప్తి చేసారు.

ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని కూలద్రోసినవాడు ఉప్పెనలా పొంగివచ్చే ప్రజాందోళనను పోలీసులు సైనికులు అణచజాలరని శ్రీ జ్యోతిబాసు అన్నారు. "నిరాయుధులైన ప్రజలను అణచివేయడానికి ఎన్నెన్ని టాంకులను మరఫిరంగులను సమీకరించి ప్రజలపై ఎక్కుపెడతారో చూద్దాం," అని ఆయన అన్నారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం బెంగాల్ కాంగ్రెసు వాదులు, పి.సి. ఘోష్ వర్గమూ కలిసి ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని కూలద్రోయడానికి కుట్రచేస్తున్నారని విమర్శించారు.

ఐక్యసంఘటన ప్రభుత్వం ఉద్దేశించిన ఆహార విధానాన్ని అమలుకాకుండా నిరోధించడానికై ఈ ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి పూనుకుంటున్నారని ఆయన అన్నారు.

ఐక్య సంఘటన ప్రభుత్వ ఆహార విధానం విజయవంతంగా అమలయితే ప్రజల బాధలు చాలావరకు తొలగి ఈ ప్రభుత్వానికి ప్రజల ఆదరాభిమానాలు మరింత పెరిగి పోతాయి కాంగ్రెస్ వారు. కాంగ్రెస్ వారికి వత్తాసుగా ఉన్న జమీందార్లు బ్లాక్ మార్కెటు వ్యాపారస్థుల అసలురంగు బట్ట బయలవుతుందని భయపడుతున్నారు.

ఐక్య సంఘటన ప్రభుత్వ ఆహార విధానాన్ని తు.చ. తప్పకుండా అమలు చేయడానికి తమపార్టీ వారు కృతనిశ్చయులై ఉన్నారనీ, అవసరమైతే, బ్లాక్ మార్కెటీర్లను అక్రమంగా నిల్వచేసే వర్తకులను జైలుకు పంపడానికి కూడా ఐక్యసంఘటన ప్రభుత్వం వెనుకాడదని శ్రీ జ్యోతిబాసు అన్నారు.

గవర్నర్ అధికారాలు

రాజ్యాంగం ప్రకారం గవర్నర్ కు మంత్రివర్గానికి ఏవిధమైన హక్కులుగల వనే విషయంపై వాస్తవపరిస్థితి తెలుసుకొనడానికై రాష్ట్ర మంత్రివర్గంలోని ముఖ్యులు నేడు అడ్వొకేట్ జనరల్‌తో సంప్రతింపులు జరిపారు.

రాజ్యాంగం ప్రకారం పరిపాలన కొనసాగడానికి వీలులేని పరిస్థితులు రాష్ట్రంలో ఏర్పడినట్లు రాష్ట్రపతికినివేదించి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడానికి రాజ్యాంగం 356వ ఆర్టికల్ కింద గవర్నర్ కు అధికారం ఉన్నది. పైగా ఏసాకు అయినా చెప్పిగవర్నర్ ఈ పని చేయవచ్చు.

ఈ సందర్భంలో గవర్నర్ చర్యను సవాల్ చేయడానికివీలు లేదని తెలిసినదని ఉపముఖ్యమంత్రి జ్యోతిబాసు అన్నారు

మ్యూజియంనుండి పోయిన వస్తువులకు తిలోదకాలు

హైదరాబాద్ నవంబర్ 15 (ఎ. ఎన్. ఎస్)

సాలార్ జంగ్ మ్యూజియంలో పిల్లల విభాగంలోనుండి కొంతకాలం అదృశ్యమైన ఆరు వస్తువుల జాడ తెలియలేదని పోలీసులు చెప్పినందున, వాటిని ప్రదర్శనంలోని వస్తువుల జాబితాలోనుండి తొలగించడానికి మ్యూజియం పాలకబోర్డు నిర్ణయించినది ఈ ఆరు గోడలలో తొలగించే నగిషీకల మేకులు

ఈ సందర్భంలో మ్యూజియం అధికారులపై వచ్చిన విమర్శలనుకూడా బోర్డు పరిశీలించినది. అవి మ్యూజియం డైరక్టర్‌పై ఆరోపణలుకావని నియమావళిలోఉన్న లోపాలను మాత్రమే చూపుతున్నాయని బోర్డు నిర్ణయించి ఈ వ్యవహారాన్ని పరిశీలించడానికి ఒక కమిటిని నియమించినది

ఇక ముందు మ్యూజియమ్‌లోనుండి వస్తువులు పోకుండా అధికారులు జాగ్రత్త తీసుకున్నారు. మ్యూజియమ్‌లో పనిచేసే వారు కొందరిని ఇటీవల శిక్షించారు కూడా.

పాల్ఘాట్ భూస్వాములు వ్యవసాయ కార్మికుల మధ్య సంఘర్షణ

20 మందికి గాయాలు

త్రివేండ్రం నవంబర్ 15 యుఎన్ఐ అతివాద కమ్యూనిస్టుపార్టీ కర్షక సంఘ నాయకత్వానఉన్న వ్యవసాయ కార్మికులకు భూస్వాములు వారిని బలపరచేవారిమధ్య పాల్ఘాట్ సమీపంలోని తెన్‌కాశి గ్రామంలో జరిగిన సంఘర్షణలో 20 మందికిపైగా గాయపడినారు. అందులో ఇద్దరు తీవ్రంగా గాయపడినారు

తీవ్రంగా గాయపడిన ఇద్దరు భూస్వాములను ఆసుపత్రిలో చేర్పారని తెలుస్తున్నది.

వేతనం విషయమై తమకోర్కెలు అంగీకరించేవరకు పనిచేయబోమని వ్యవసాయ కార్మికులు నిరాకరించారనీ గత మూడు రోజులుగా ఈ వివాదం కొనసాగుతున్నదని. భూస్వాములు ఇతర చోట్ల నుండి పనివారిని తెచ్చి పని ప్రారంభించడంతో కొట్లాట చెలరేగిందనీ తెలుస్తున్నది.

పోలీసులకు ఎవరూ ఫిర్యాదు చేయకుండా నిరోధించాలని వ్యవసాయ కార్మికులు యత్నించారనీ, భూస్వాములలో ఒకరికి బందువైన శ్రీ జయదేవన్ తప్పించుకొని స్కూటర్ మీదవెళ్ళిపోయాడనీ, దారిలో లారీకెడ్డుకొని మరణించాడని తెలుస్తున్నది. పోలీసులు అక్కడికి తదుపరి చేరుకొని రిజిస్టర్ చేసుకున్నారు

శాసన సభ్యుల సస్పెన్షన్‌పై మహారాష్ట్ర హైకోర్టులో రిట్

బొంబాయి నవంబరు 15 (పి. టి. ఐ) మహారాష్ట్ర అసెంబ్లీకి చెందిన 45 మంది ప్రతిపక్షసభ్యులను నవంబరు 17న సస్పెండ్ చేస్తూ స్పీకర్ ఇచ్చిన రూలింగుకు వ్యతిరేకంగా శ్రీ వి. ఆర్ గవాయే అనే సమితి సభ్యుడు రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

శాసన సభ్యులను సస్పెండ్ చేసే అధికారం స్పీకరుకులేదని శ్రీ గవాయే తన పిటిషన్‌లో వాదించారు.

సభలో అల్లరిగా ప్రవర్తించిన నేరానికి ఏ సభ్యునైనా కొన్ని రోజులవరకు సభకుహాజరుకారాదని స్పీకరు ఆదేశించవచ్చునే కాని సస్పెండు చేయడానికి వీల్లేదని ఆయన అన్నారు.

బొంబాయి.గుజరాత్ తీర సముద్ర గర్భంలో చమురు నిల్వలు

సోవియట్ బృందం నిర్వహించిన అన్వేషణ ఫలించిన సూచనలు

డెహ్రాడూన్, నవంబర్ 15 (పిటిఐ) గుజరాత్, బొంబాయి తీరంలోని సముద్రగర్భంలో చమురుకై జరిపిన అన్వేషణ ఫలప్రదమయ్యే సూచనలు కనిపించినటు తెలుస్తున్నది.

ఈఅన్వేషణ కార్యక్రమం సందర్భంగా డ్రిల్లింగ్ పరిశోధనలను నిర్వహించిన సోవియట్ శాస్త్రవేత్తల బృందంవారు నివేదిక సమర్పించారు.

సోవియట్ భూగర్భ పరిశోధన పరికరాలతో కూడిన నౌక 1964 సెప్టెంబర్‌లో భారత దేశతీర జలాలలో పరిశోధనలు ప్రారంభించింది. మొదట 18 నెలలు పనిచేయడానికి ఉద్దేశించిన సర్వేను మరి 15 నెలలపాటు పొడిగించడం జరిగింది. గత జనవరిలో సర్వే ముగిసింది.

కాంబే సింధుశాఖ దక్షిణ పాతలో జరిపిన సర్వేలో చమురు నిల్వలున్నట్టుగా సూచించే లక్షణాలు బయటపడి నట్టు తెలుస్తున్నది.

బంగాళా ఖాతంలోను, కోరమండల తీరంలోను కూడా చమురు బావులకు ఆస్కారం ఉన్నది.

ఢిల్లీలో "కిసాన్" భవన్ నిర్మాణానికి కృషి

న్యూఢిల్లీ, నవంబర్ 15 (యు.ఎన్ ఐ)

న్యూఢిల్లీలో అనేక అంతస్తుల అందమైన భవనాలు ఎన్నో ఉన్నాయి. కాని కర్షకులు మాది అని చెప్పుకోదగ్గ భవనమేదీలేదు. అటువంటి భవనం ఒకటి ఏర్పాటు చేసుకోవాలని వారు యోచిస్తున్నారు.

న్యూఢిల్లీలోని "కృషి భవన్"లోకి కూడా కర్షకుని కనుమరుగా ప్రవేశం లభించదు. అని అఖిల భారతీయ కర్షకుల సంఘం "కృషక్ క్లబ్" ప్రధాన కార్యదర్శి అన్నారు. అందు కోసం ఒక "కిసాన్ భవన్"ను నిర్మించదలచామని ఈభవనంలో ఢిల్లీకి వివిధ ప్రాంతాలనుండి వచ్చే కర్షకులకు నామమాత్రపు ధరపై భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తామని ఆయన అన్నారు.

భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ సమీపంలో ఈ భవనానికి స్థలం ఇవ్వాలని ఆయన కోరారు. ఈభవనంలో శాశ్వత ప్రాతిపదికపై వ్యవసాయ ప్రదర్శనం ఒకటి ఏర్పాటు చేస్తారు.

ఈభవన నిర్మాణానికి 8 లక్షలు సేకరించాలని క్లబ్ సంకల్పించినది.

ఫిలిప్పైన్స్ ఎన్నికలో 110 మంది హత్య

మనీలా నవంబర్ 15 (యు పి ఐ)

ఫిలిప్పైన్స్ చరిత్రలో మున్నెన్నడు లేనంతగా ప్రస్తుతపు ఎన్నికలలో రాజకీయ ప్రత్యర్థుల హత్యలు ఉధృతమైనాయి. ఇంతవరకు 110 మంది హత్యకు గురైనారు

మంగళవారంనాడు 24 గంటలలో 9 మంది హత్యకు గురైనారు. 48 మంది గాయపడినారు. మొత్తం గాయపడిన వారి సంఖ్య 98 అని అధికార వర్గాల వారు తెలుపుతున్నారు. ఈ హత్యా కాండ అంతా గత మూడున్నర నెలల ఎన్నికల ప్రచారంలో జరిగాయి.

కాంగ్రెస్ నాయకుల సమాలోచనలు

(1వ పేజీ తరువాయి)

అధ్యక్ష పదవిలో అవిచ్ఛిన్నంగా కొనసాగరాదన్న నిబంధనను ప్రస్తుత పరిస్థితిలో సడలించడం ఎంతవరకు వాంఛనీయమనేదే పరిశీలించవలసిన సమస్య

అధ్యక్ష పదవికి అభ్యర్థిని నిర్ణయించే విషయంలో రేపు కార్యవర్గ సమావేశంలో అనుసరించవలసిన పద్ధతిని ప్రధాని చర్చించినట్లు తెలుస్తున్నది

తరువాత శ్రీ ఎస్.కె. పాటిల్ ప్రధానిని కలుసుకొన్నారు.

అంతకు పూర్వం శ్రీ పాటిల్ శ్రీ కామరాజ్‌ను కలుసుకొని, అధ్యక్ష పదవికిపోటీ జరిగే పక్షంలో తాను పోటీ చేయాలన్న తన నిర్ణయాన్ని వివరించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేయదలచినట్టు శ్రీ నందాకూడా ఇదవరకే వ్యక్తంచేశారు. శ్రీ నందాను ప్రధాని పూర్తిగా బలపరుస్తున్నట్లు ఆయనకు సన్నిహితులైన వారు పేర్కొంటున్నారు.

అధ్యక్షుడి ఎన్నిక విషయంలో ప్రముఖపాత్ర వహిస్తున్న మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప శ్రీ పాటిల్, శ్రీ అతుల్యఘోష్ శ్రీ సి. బి. గుప్తలను కలుసుకొని చర్చలు జరిపారు. శ్రీయుతులు ఫక్రుద్దీన్ అలీ అహమద్, చవాన్, రామసుభాగ్‌సింగ్ కూడా వారిని కలుసుకొన్నారు.

నేటిరాత్రి బాగా పొద్దుపోయేవరకు కూడా అగ్రనాయకుల సమాలోచనలు జరిగాయి. శ్రీ కామరాజ్‌కు శ్రీ పాటిల్ నేటిరాత్రి చేసిన విందుకు శ్రీయుతులు అతుల్యఘోష్ సి. బి. గుప్త కూడా హాజరైవారు.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా 'పార్టీలో ప్రజలలో విశ్వాసాన్ని ఉత్తేజపరచగల వ్యక్తిని ఎన్నుకోవాలని' సూచిస్తూ పార్లమెంటులోని 38మంది కాంగ్రెస్ సభ్యులు శ్రీ కామరాజ్‌కు ఒక లేఖ పంపారు.

ప్రభుత్వోద్యోగులకు నగరంలో గృహవసతి కల్పనకు ప్రతిపాదన

హైదరాబాద్, నవంబర్ 15 (ఏ ఎన్.ఎస్)

నగరంలో నివసించే ప్రభుత్వోద్యోగులలో స్వంత ఇళ్లు లేనివారికి గృహవసతి కల్పించాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలిసినది.

ఇంతవరకు ఇళ్లు కేటాయించని ప్రభుత్వోద్యోగులకు మాత్రమే ఇప్పుడు ఇళ్లు కేటాయిస్తారు.

ఉద్యోగులు పలానా ప్రాంతంవారనే విషయంతో నిమిత్తం లేకుండా అన్ని ప్రాంతాలవారి సర్వీసు సీనియారిటిని బట్టి ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

ప్రపంచ ఆహారసంస్థ అధ్యక్షుని ఎన్నిక

తిరిగి పోటీకి డాక్టర్ సేన్ అనర్హుడని నిర్ణయం

రోమ్, నవంబర్ 15 (ఎ.ఎఫ్.పి)

ఐక్యరాజ్యసమితి ఆహారవ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్‌గా తిరిగి ఎన్నిక కావడానికి డాక్టర్ బి. ఆర్. సేన్ (ఇండియా) అనర్హుడని ఆ సంస్థ సర్వప్రతినిధి సభ నేడు నిర్ణయించింది.

మంగళాడామ్ సమస్య

పార్లమెంటరీ పార్టీ కార్యవర్గంలో తీవ్ర వాదోపవాదాలు

న్యూఢిల్లీ, నవంబరు 15 (యు ఎన్ ఐ) మంగళాడామ్ నిర్మాణం పూర్తి కావడంపై అయూబ్ ఖాన్‌కు అభినందన సందేశం పంపటంపై పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో నేడు తీవ్రమైన వాదోపవాదాలు జరిగినప్పటికీ చివరకు ప్రధాని చర్యను ఆమోదించారు

ఆ డామ్‌ను నిర్మించిన ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతం కూడా మనదేశంలో అంతర్భాగమే నవేది మన వైఖరైనప్పుడు ఆ విధంగా అభినందన సందేశం పంపడం ఉచితమా అనే విషయంపై తీవ్ర వాదోపవాదాలు జరిగాయి

ఆ విషయంపై ప్రధానితో రాజ్యసభలోని కాంగ్రెస్ డిప్యూటీ విప్ శ్రీ రఘుబీర్ సింగ్ ఘర్షణపడ్డారు. "ఈ విధంగా కొంతభూభాగాన్ని ధారాదత్తం చేయడానికి అనుమతించం" అని ఆయన బిగ్గరగా అరచారు.

ఆ విధమైన వాదభ్యకూ ప్రధాని తీవ్రమైన అభ్యంతరం తెలిపారు ఆ సభ్యుడు క్షమాపణ చెప్పుకోవాలని ప్రధాని అన్నారు.

డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్‌తోసహా కొంత మంది సభ్యులు నచ్చచెప్పగా శ్రీ రఘుబీర్ సింగ్ పంజాబీ తనవ్యాఖ్యను ఉపసంహరించుకొన్నారు.

అభినందన సందేశం పంపడంవల్ల ఆక్రమిత కాశ్మీర్‌పై మన హక్కులకు భంగం కలగలేదని ఆ తరువాత లోక్‌సభలో చెప్పినట్టుగానే ఆకార్యవర్గ సమావేశంలో కూడా ప్రధాని చెప్పారు

ఆ విషయంలో అయూబ్‌కు పంపిన సందేశాన్ని గురించి ముందుగా సభ్యులకు వివరించే నిమిత్తమే ఆమె ఈ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీయుతులుమహన్ ధారియా ఇంద్రజిత్‌మల్హోత్రా డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ కూడా చర్చలో పాల్గొన్నారు.

కాశ్మీర్‌పై మనవైఖరిని ఈ సందర్భంలో సభ్యులు పునరుద్ఘాటించారు.

అధికారభాషా బిల్లులోనూ పార్లమెంటు సమావేశాలలో పరిశీలనకు రానున్న బిల్లులపై అసంతృప్తి సభ్యులు బహిరంగా పర్చడి చర్చలు జరపాలనే సూచనపట్ల ప్రధాని ముమ్ముటగా ప్రకటించారు దానివల్ల పార్లమెంటులో కాంగ్రెసు సభ్యులు భిన్నాభిప్రాయాలు ప్రకటించే పరిస్థితి లేకుండా పోతుంది.

శాసన సభ్యులపార్టీల మార్పిడి గురించి కూడా కార్యవర్గం చర్చించింది. ఆవిషయంపై వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో ప్రధాని చర్చలు జరపాలని వారు సూచించారు.

రాజకీయరంగంలో సుస్థిరత సాధనకై ఆపార్టీల మార్పిడి పద్ధతిపోయేట్లు చూడాలని సమావేశం అభిప్రాయపడింది.

మంగళా డామ్‌వద్ద పాక్‌పహరా సైనికుల స్థావరాలనిర్మాణం

న్యూఢిల్లీ, నవంబర్ 15 (యుఎన్ఐ) మంగళా డామ్ పరిసరాల్లో పాకిస్తాన్ పహరా సైనికులకు కట్టడాలను నిర్మించిందా?

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి యీలా సమాధానమిచ్చారు:- మన గతానుభవాల దృష్ట్యా, పాకిస్తాన్ అట్టి స్థావరాలను నిర్మించి ఉంటుందనే మనం అనుకోవచ్చు అయితే ఆ విషయం ఖచ్చితంగా మాత్రం తెలియదు.

ఇచ్చోగిల్ కాలవపొడవునా నిర్మించు కొన్నటువంటి పహరా సైనికుల స్థావరాలను మంగళా డామ్ వద్ద కూడా పాకిస్తాన్ నిర్మించినట్టు సింధు నదీజలాల వ్యవహారాల భారతీయ కమిషనర్ ఇటీవల అక్కడికివెళ్ళినప్పుడు కనిపించిందా అని విలేఖరులు ప్రశ్నించారు.

వాయిదాలపై ట్రాన్సిస్టర్

నెలకు రూ. 25/-ల వాయిదాలపైన ప్రపంచ ఖ్యాతిగాంచిన విండ్ సార్ - హితాచి 8 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పొందండి ధర: రూ. 265/-

Apply to:—
SWISS TELEVISION CO.,
(AB-55), P.O. Box 1320,
DELHI-6.

క్రొత్తది!
టినోపాల్
యొక్క
మితవ్యయ ప్యాక్



'కార్పికె పరిపోయే పొట్లములో'.
'రెగ్యులర్ ప్యాక్'లో కూడ లభిస్తోంది.
సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్
సుహృద్ గైగి లిమిటెడ్, బొంబాయి-1.
sgt 31/67 TL

ఖండేల్‌వాల్ పెయింట్స్

అన్ని ఉపయోగములకు అనువైనవి
INTERPUB/K.P.4 TEL

తలనొప్పా?
మటుమాయమగుటకు
ఒకే ఒక
సారిడన్ 'రోష్' చాలును!

పంటినొప్పి, ఒంటినొప్పి మరియు బహిష్టు నొప్పికి కూడ సారిడన్ ఉత్తమమైనది. సారిడన్ నొప్పిని పోగొట్టుటయే గాక, హాయి నవోత్సాహములను కూడ కలిగించును! పిల్లలకు ½ నుండి ½ బిళ్ళ వరకు మాత్రమే చాలును.

'రోష్' తయారు
ఏకైక డిస్ట్రిబ్యూటర్లు:
వాల్టాస్ లిమిటెడ్

VT-5332

"ప్రపంచంలో నామమాత్రపు క్రిస్టియనులే అధికం"

మానసిక పరివర్తన అవసరమని డాక్టర్ అక్బర్‌హక్ ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 15

ప్రపంచంలో ఈనాడు క్రిస్టియనులమని చెప్పుకుంటున్న వారు చాలామంది క్రైస్తవబోధనలను బైబిలు ఆదేశాలను పాటించడం లేదని అందుచేత వారు నిజమైన క్రిస్టియనులు కారని ప్రముఖ ఎవాంజిలిస్టు మతబోధకుడు డాక్టర్ అక్బర్ హక్ నేడిక్కడ అన్నారు.

అమెరికా ఇంగ్లండు, యూరప్ దేశాలు క్రిస్టియన్ జాతులు కావని ఆయన అన్నారు. అసలు క్రిస్టియానిటీ మతమేకాదని అదొక జీవన విధానమని అన్నారు. క్రిస్టియానిటీ మతమని చెప్పే విషయంతో తాను ఏకీభవించడం లేదని ఆయన అన్నారు. [illegible] క్రిస్టియన్‌లుగా పరిగణింపబడే వారు మోక్షం పొందరని, "నన్ను ప్రభువు అని పిలిచినవారికి కాక నేను బోధించిన దానిని ఆచరించిన వారికే మోక్షం లభిస్తుంద"ని ఏసుక్రీస్తే స్వయంగా చెప్పారని అన్నారు. మనిషి మనస్సును మార్చడమే తను ఎవాంజలిస్టు ఉద్యమ లక్ష్యమని ఆయన అన్నారు. అందుకే తాను అనేక ప్రాంతాలు సందర్శించి బోధిచేస్తున్నామని దాని ప్రభావంపట్ల సంతృప్తికరంగానే ఉన్నదని. అయితే మనిషి మనసులో ఏం జరుగుతుందో తెలుసుకోవడం కష్టమని అన్నారు.

ఇస్లామ్ నుండి క్రిస్టియన్ మతానికి మారడానికి కారణాలేమిటని ప్రశ్నించగా డాక్టర్ హక్ ఇస్లామ్ మతం కాదని అదొక శాసనమని. "ఖురాన్" మనిషి ఎలా ప్రవర్తించాలో శాసించినదని, అలా నడుచుకొని "దైవదత్తం" కావాలని బోధిస్తుందని, క్రిస్టియన్ మతంపుచ్చుకున్నతర్వాత "జ్ఞానోదయం" పొందానని ఆయన అన్నారు.

హిందూమతం ద్వారా ముక్తి లభించదా అని ప్రశ్నించగా లభిస్తుందనే విశ్వాసం మీకు ఉంటే నేను కాదను అని అన్నారు

కుర్మిద్ద యూత్ క్లబ్ ఎన్నికలు

కుర్మిద్ద, నవంబర్ 15

ఇబ్రహీంపట్నంలోని కుర్మిద్ద రెడ్డియేట్ యూత్ క్లబ్ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. సంఘ సభ్యులైన శ్రీ కె. రాంలింగం సమావేశానికి అధ్యక్షత వహించారు. క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులుగా క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

బి. రాంకిష్టారెడ్డి (అధ్యక్షుడు)
బి. శ్రీ కిషన్ రెడ్డి (ఉపాధ్యక్షుడు)
వి గురునాథము (కార్యదర్శి)
కె. షాబీర్ మియా (సహాయకార్యదర్శి)
వి. కృష్ణయ్య (కోశాధికారి) బి. కృష్ణారెడ్డి (ఆటల కార్యదర్శి) డి. మల్లి ఖార్జునరావు (సాంస్కృతిక కార్యదర్శి)
యమ్. వీరప్ప (సాంఘిక కార్యదర్శి)
పి. కృష్ణమూర్తి (విద్యా కార్యదర్శి)
వి. రాంచందర్ (ఆరోగ్య కార్యదర్శి)

ఈ క్రింద పేర్కొన్నవారు సలహా సంఘం కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

పి. రత్నయ్య (అధ్యక్షుడు) పి. సత్తిరెడ్డి (ఉపాధ్యక్షుడు) కె. రాంలింగం: బి. యాదగిరిరెడ్డి (సభ్యులు)

కొత్తగూడెం సమితిలో కుటుంబ నియంత్రణ కృషికి ప్రశంస

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, నవంబరు 15

శ్రీ అహమద్ అలీఖాన్, ఖమ్మం కలెక్టరు కొత్తగూడెం పంచాయతీ సమితిలో పర్యటించి పెనుబల్లి, [illegible] రాజాపురం, విరిగుంట గ్రామాలలో జరుగుతూయున్న అభివృద్ధి కార్యక్రమాలను తనిఖీ చేశారు.

కుటుంబ నియంత్రణ వారంలో కొత్తగూడెం పంచాయతీసమితిలో జరిపించిన 642 ఆపరేషనులను పురస్కరించుకొని కలెక్టరు సమితి సిబ్బందిని అభినందించారు. యీ కార్యక్రమంలో కొత్తగూడెం రాష్ట్రములో ప్రథమంగా ఖమ్మంజిల్లా పరిగణించబడేటట్లు తోడ్పడవలసిందిగా ప్రజలను కోరారు. జిల్లాలో మంచి రోడ్ల నిర్మాణం జరిగినందుకు జిల్లాపరిషత్తును అభినందించారు.

"విశ్వసిద్ధి" నౌక జల ప్రవేశం

విశాఖపట్నం, నవంబరు 15 (పి.టి.ఐ.)

హిందుస్థాన్ నౌకా కర్మాగారంలో నిర్మించిన 12600 హండ్రెడ్ వెయిట్ బరువుకల సరుకుల నౌక "విశ్వసిద్ధి"ని విశాఖ కలెక్టరు నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈనౌక భారత నౌకాయాన సంస్థ వారిది.

గాంధీ మండపానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిడదవోలు, నవంబరు 17

చింతలపూడి యువజన సమాఖ్య వారు గ్రామంలో 2000 రూపాయలు విరాళములు వసూలుచేసి, గ్రామ మధ్యలో నిర్మించిన గాంధీ మండపములో [illegible] ఆవిష్కరించారు. గాంధీ విగ్రహాన్ని [illegible] సమితి బి.డి.ఓ. శ్రీ పి. కావయ్య చౌదరి ఆవిష్కరించారు.

కార్యక్రమానికి హాజరైన యస్. బి యస్. సంస్కృత హైస్కూల్ హెడ్ మాస్టర్ శ్రీ కె. గణపతిరావు అధ్యక్షత వహించారు

గాంధీజీ మహోన్నతుడని అయన ఒక్కడే ఎన్నో ఉద్యమాలు నడిపి స్వాతంత్ర్యం తెచ్చారని అందుకు ఆత్మశక్తి కార్యదీక్ష కావలయునని యువకులు ఆయనను ఆదర్శంగా పెట్టుకొని. ముందుకు పోవాలని శ్రీ కావయ్య చౌదరి అన్నారు.

యువజన సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఉపేంద్రరావు తన నివేదికలో, మా సమాఖ్య ఇప్పటికి 15 వందల ఖర్చుగాగల కాల్వ గండి శ్రమదానంతో పూడ్చివామని ఇప్పుడు ఈ విగ్రహాన్ని ఆవిష్కరించుకొన్నామని. ఇకముందు గ్రంధాలయ భవనము. స్కూలు భవనము, పశువుల హాస్పిటల్ భవనముల నిర్మాణములు జరుప నిర్ణయించుకొన్నామని. పురమువలె గ్రామ పెద్దలు మాకు చేయూత నివ్వాలని విజ్ఞప్తి చేశారు.

చింతలపూడి సర్పంచ్ శ్రీ వి. సీతారామాంజనేయులు యువజన సమాఖ్య కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో తమ అండదండలుంటాయని హామీయిచ్చారు.

శ్రీయుతులు యం. సీతారామయ్య వై. శ్రీరాములు. టి. కాశిరెడ్డిగారలు ప్రసంగించిన అనంతరం శ్రీ డి. కాశీశ్వరరావు వందన సమర్పణలో సభ సమాప్తమైనది.

ఆగాఖాన్‌కు మంత్రి, అధికారుల స్వాగతం

న్యూఢిల్లీ, నవంబర్ 13 (యు ఎన్ ఐ)

భారత ప్రభుత్వ ఆహ్వానంపై దేశంలో పర్యటించడానికి వచ్చిన షియా ఇస్మాయిలీ తెగకు చెందిన ముస్లిముల మతాధిపతి ఆగాఖాన్‌కు ఢిల్లీలో నేడు ఘన స్వాగతం లభించినది

ఆగాఖాన్ అహమదాబాద్ నుండి ప్రత్యేక విమానంలో ఇక్కడికివచ్చారు. విమానాశ్రయంలో, ఆయనకు కేంద్ర పెట్రోలియం రసాయనిక శాఖల సహాయ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య రాష్ట్రపతి సైనిక కార్యదర్శి విదేశాంగ కార్యదర్శి శ్రీ రాజేశ్వర దయాళ్, పలువురు దౌత్యాధికారులు ఇతరులు స్వాగతం చెప్పారు.

హుజూరాబాద్ తాలూకా ఆటల పోటీలు

హుజూరాబాద్ నవంబర్ 15

స్థానిక పంచాయతీ సమితి ఆధ్వర్యాన హుజూరాబాద్ తాలూకా ఆటల పోటీలు ఈనెల 6వ తేదీనుండి 10వ తేదీ వరకు జరిగినవి ఈపోటీలలో తాలూకాలోని యువకులు పాల్గొన్నారు. ప్రతిరోజు జరిగిన ఆటలలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం జరిగినది.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా ఆర్.డి.ఓ శ్రీ డి. శామ్యూల్ అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు శ్రీ రాజారాం బహుమతులు ప్రదానం చేశారు. తాలూకా తహశీల్దారు. సమితి అధ్యక్షులు శ్రీ జనార్దన్ రెడ్డి. బి డి. ఓ పంచాయతీసర్పంచ్ శ్రీ బి. జగన్నాధనాయుడు సభలో పాల్గొన్నారు.

సమితి ఎస్.ఇ.ఓ. శ్రీ వసంతరావు జనగణమన గీతంతో సభ ముగిసింది.

కర్నూలు హోటల్ వర్కర్లకు బోనస్

కర్నూలు, నవంబర్ 15

కర్నూలు హోటల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి ఎస్. కృష్ణమూర్తి. హోటల్ యజమానులతో సంప్రతింపులు జరిపిన పిమ్మట వెల్‌కమ్ హోటల్ యజమానులు వర్కర్స్‌కు 45రోజుల పూర్తి జీతము బోనసు, 4రూపాయలు ఇంక్రిమెంట్ ఇవ్వడానికి అంగీకరించారు. లేబర్ ఆఫీసరు సమక్షంలో ఈ అంగీకారం కుదిరింది. ఈనెల 8వ తేదీన యజమానులు. బోనసు ఇంక్రిమెంటు కార్మికులకు అందజేశారు. కొన్ని హోటళ్లలో ఒక నెల జీతం మాత్రమే బోనస్ గా ఇచ్చారు.

బియ్యం ధర, నీటి రేటు బస్సు చార్జీల హెచ్చింపు పూర్తిగా అక్రమం

వెంటనే అసెంబ్లీ సమావేశం ఏర్పాటుచేయాలని స్పీకరుకు బద్రీవిశాల్ అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 16

రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా, ఏకపక్షంగా బియ్యం ధర, నీటిరేటు బస్సు చార్జీలను హెచ్చించినందువల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించడానికి వెంటనే అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎస్ ఎస్ పి శాసనసభ్యుడు శ్రీ బద్రి విశాల్ పిట్టి టెలిగ్రామ్ ద్వారా గవర్నరును స్పీకరును కోరారు.

మూడు ప్రధానావసరాల ధరలు హెచ్చించడం ఏవిధంగాను సమర్థనీయం కాదని. ఈ చర్య ఫలితంగా ఇదివరకే దెబ్బతిన్న ప్రజల ఆర్థిక జీవితం పూర్తిగా విచ్ఛిన్నంకాగలదని శ్రీ బద్రీవిశాల్ అన్నారు

అసెంబ్లీ సమావేశంలేని సమయంలో ఈ హెచ్చింపుచేశారని ఆయన అన్నారు.

వెంటనే అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటుచేయవలసి దిగా పట్టుపట్టు అని ప్రస్తుత స్తబ్ద వాతావరణాన్ని ఛేదించి సామూహికంగా ఉత్తేజ పూర్వకంగా ప్రజలు ఆందోళన జరిపేందుకు అఖిల పక్ష కార్యాచరణ సమితి ఏర్పాటుకావాలని ఆ సంయుక్త సోషలిస్టు నాయకుడు విజ్ఞప్తి చేశారు.

హిందీ నాగరిబోధ్ పరీక్ష ఫలితాలు

HYDERABAD, Nov. 15.

The following is the result of the Hindi Nagaribodh Examination which was conducted in the month of September, by the Hindi Prachar Sabha, Hyderabad.

Merit List

427 Tadimakalla Nagendra I, 1607 K. Srinivas Reddy II, 395 Mukerpu Vijayakumar III.

First Class

9 12 14 25 66 93 94 96.
105 06 52 65 94.
224 27 39 42 45 64 70 71 73 74 78.
319 21 22 25 29 43 46 48 49 51 52 53 54 55 56 57 58 60 61 62 63 64 66 67 68 69 73 74 80 81 84 89 90 92 94 95 96 98 99.
400 1 8 10 11 12 13 21 22 25 26 27 28 29 30 31 32 48 50 57 66 67 68 71 73 77 78 80 83 92 96.
503 9 15 16 18 26 27 28 29 31 32 34 35 59 60 61 63 64 65 71 80 81 82 83 84 95.
600 1 3 5 6 7 9 11 15 16 18 19 20 21 22 23 24 25 30 87 90 92 94 96.
727 40 43 52 58 78 88 89 90.
809 70 79 82.
907 50 51 52 53 54 57 58 59 60 61 62 63 64 68 75 81 83.
1005 7 16 17 20 26 27 29 33 55 73 77 78 79 80 82 85 86 88 89 92 93 99.
1100 5 6 7 8 9 10 12 15 16 18 23 26 31 46 49 50 52 53 55 56 57 58 60 61 67 83.
1214 18 20 21 23 44 47 51 69 70 71.
1309 11 12 13 15 16 17 18 21 24 25 28 34 39 41 47 63 64 65 70 86 97.
1414 38 42 53 55 57 59.

Second Class

1 3 5 7 13 15 19 20 21 30 31 33 35 36 37 48 52 84 91 97 99.
101 2 4 10 16 18 22 23 24 37 38 44 57 61 63 66 69 74 75 97 98.
215 19 22 23 25 28 29 30 32 35 38 40 41 43 46 47 49 52 55 56 57 61 62 65 67 69 72 75 76 77 79 80 81 82 87 88.
303 5 13 14 15 20 23 28 45 50 59 65 70 82 93.
407 20 24 33 49 51 52 69 70 72 74 75 76 79 81 84 86 95.
501 5 6 8 12 13 14 17 20 22 24 25 30 33 36 39 53 55 57 66 67 72 73 76 87 94 96 99.
602 4 8 10 12 26 27 28 33 34 78 79 80 81 85 88 89 93 95 97 98.
700 1 2 6 7 10 17 20 22 30 31 33 36 39 41 47 49 56 64 65 66 67 68 69 71 74 75 77 79 83 85 86 87 96.
803 6 7 8 20 21 22 25 28 64 72 77 86 88.
902 32 39 44 45 55 56 66 67 70 76.
1008 10 12 13 18 19 22 23 30 31 37 38 42 45 47 49 54 56 71 83 84 87 96 97.
1111 14 25 27 28 45 47 48 51 54 59 62 64 69 76 77 78 80 87.
1213 17 45 48 50 56 58 66 72 73 74 75 76 77 78 79 80 81 83 84 85 86 87 89 90 91 92 96 98.
1305 10 19 38 85.
1422 23 24 25 26 27 28 29 31 33 37 41 46 49 50 51 52 58.

Third Class

6 10 11 16 17 22 23 24 26 27 29 38 39 42 43 44 45 46 49 71 72 74 76 82 89 90 98.
107 8 9 19 20 21 26 30 31 39 40 41 42 46 47 49 53 54 58 59 60 62 64 71 73 81 82 87 88 89 92 93 96 99.
200 14 17 18 20 31 36 44 50 51 53 54 58 60 63 66 68 83 84 86 93.
307 10 12 16 24 27 38 44 47 71 75 88.
403 4 15 17 18 41 44 45 82 93 94 97.
502 4 7 10 11 19 21 23 38 41 42 46 47 51 54 56 74 75 77 85 86 90 92 93.
629 31 32 72 73 75 76 83 84.
703 4 5 8 9 16 18 21 23 26 28 34 35 37 44 45 46 48 54 55 57 59 60 62 70 73 76 81 82 91 92 93 94 97.
800 1 4 19 23 27 30 31 34 36 37 38 39 41 42 43 46 47 50 52 54 57 59 61 66 67 74 80 84 89 92 93.
901 6 8 11 36 42 65 72 73 77 78 84 94 96 97 99.
1002 6 9 11 14 21 24 36 40 43 44 46 48 50 51 53 72 74 75 76 81 94 95.
1102 3 4 13 17 19 21 24 29 30 34 38 39 40 41 42 44 63 65 66 68 73 81 82 84 85 86 88 90 98.
1206 7 10 12 15 22 29 38 39 42 46 49 57 61 62 65 67 68 82 88 94.
1302 4 6 40 42 49 58 62.
1419 20 21 32 35 36 39 40 43 47 48 54 60 67 69.

The results of the following centres are under consideration: (1) Hyderabad; (2) Nagulpadu; (3) Devroppal; (4) Maripalligudem; (5) Madansuri; (6) Sonpeth; (7) Narsimlapet; (8) Raghupatipet.

నాగా విద్రోహులకు అమెరికా గూఢచారి సంస్థ ప్రోత్సాహం

సి.ఐ.ఎ. మాజీ అధికారి జాన్‌స్మిత్ వెల్లడి

మాస్కో నవంబర్ 15 (యు పి ఐ)

భారతదేశంలో కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్న నాగావిద్రోహులను అమెరికా గూఢచార సంస్థ పురికొల్పినదని భారత పాకిస్థాన్ మధ్య సంఘర్షణ రేకెత్తించడానికి అమెరికా చేయగలిగినదంతా చేసిందని అమెరికా గూఢచారి సంస్థ సి ఐ ఏ పక్షాన భారతదేశంలో పనిచేసిన జాన్‌స్మిత్ వెల్లడించారు.

ఇప్పుడు రష్యాలో ఆశ్రయం పొందిన జాన్‌స్మిత్ ఒక సోవియట్ పత్రికలో వ్రాసిన వ్యాసంలో ఆ విషయం వెల్లడించారు.

అమెరికాలో భారత రాయబార కార్యాలయపు సైనిక వ్యవహారాల సలహాదారుగా పనిచేసిన ఒక సైనికాధికారి [illegible] ఆయన సహాయాధికారి కలసి పెక్కు ఏళ్ళ తరబడిగా రహస్యమైన సైనిక సమాచారాన్ని అమెరికా గూఢచారి సంస్థకు అందజేస్తున్నారని జాన్‌స్మిత్ తెలియజేశారు.

భారతదేశంలో సి ఐ ఏ తరపునగూఢచారి చర్యలు జరుపుతున్న ముఖ్యులలో ఢిల్లీలో [illegible] ఫిలిప్పీన్ రాయబారిగా పనిచేసిన వ్యక్తి కూడా ఉన్నారు.

తాను స్వయంగా భారతదేశంలో సి.ఐ.ఏ. ఏజెంట్ గా పనిచేశానని రహస్య సమాచారాన్ని సేకరించానని జాన్‌స్మిత్ ఈ వ్యాసంలో తెలియజేశారు.

దేశంలో వ్యవసాయరంగంలో అధికోత్పత్తి కృషికి వెన్నుపోటు పొడవడానికి సమష్టి వ్యవసాయం ప్రారంభించడానికై జరిగిన ప్రయత్నాన్ని అపఖ్యాతి పాల్జేయడానికి సి.ఐ.ఏ చేయగలిగినదంతా చేసినది

భారతసైన్యంలో ఇబ్బంది వ్యవహారాల ప్రధానాధికారిగా పనిచేసిన ఒక జనరల్‌తోసహా పెక్కుమంది ఉన్నత సైనికాధికారులు సి.ఐ.ఏ. వద్ద వేతనం పుచ్చుకొని రహస్య సమాచారాన్ని అందిస్తున్నట్లు చూచి తాను దిగ్భ్రమ చెందానని జాన్‌స్మిత్ చెప్పారు.

జాన్‌స్మిత్ తాను భారతదేశంలో కొనసాగించిన కార్యకలాపాలను గురించి "నేను సి.ఐ.ఏ. ఏజెంట్‌గా పనిచేశాను." అనే గ్రంధం వ్రాశారు. లిటరెరీ గెజెట్ అనే పత్రికలో ఈ గ్రంథాన్ని సీరియల్ గా ప్రచురిస్తున్నారు. ఈ పత్రికలో నేడు ఈ వ్యాసంతో బాటు జాన్‌స్మిత్ ఫోటోకూడా ప్రచురించారు.

భారత-పాకిస్థాన్ మధ్య ఇటీవలి సంఘర్షణ జరగడానికి ముందు తగాదాను రెచ్చగొట్టే పరిస్థితిని నిర్మింప చేయడంలో అమెరికా గూఢచారి సంస్థ ప్రముఖపాత్ర వహించినదనీ, తిరుగుబాటుకు పూనుకున్న నాగావిద్రోహులకు ఆయుధాలు, ధనము అందజేసినదనీ రహస్యసమాచారం సేకరించిపెట్టినదనీ ఆదేశాలు జారీ చేసినదని ఈ వ్యాసంలో వెల్లడించారు.

నెహ్రూ ప్రధానిగా ఉన్నంతకాలం ఆయన ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టి అపఖ్యాతి పాల్జేయడానికి అమెరికా గూఢచారి సంస్థ తన యావత్ శక్తిని కేంద్రీకరించి కృషిచేసినదని. జాన్‌స్మిత్ ఈ వ్యాసంలో తెలియజేశారు.

భరణాల రద్దుపై అసలు నిర్ణయమే గైకొనలేదు

లోక్‌సభలో శ్రీ చవాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ నవంబర్ 15 (పి టి ఐ)

మాజీ సంస్థానాధీశులకుకల ప్రత్యేక హక్కులనూ, భరణాలను రద్దుచేసే విషయంపై ప్రభుత్వం ఇంకా ఎట్టినిర్ణయం గైకొనలేదని హోం మంత్రి శ్రీ చవాన్ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

భరణాలను రద్దు చేయాలనే నిర్ణయాన్ని మళ్ళీ మార్చుకొంటున్నారనే ఆరోపణలకు సమాధానమిస్తూ, ఇంకా అసలు ఎట్టి నిర్ణయం గైకొనలేదనే చెపుతున్నానని ఈ విషయంలో అపార్థం చేసుకోరాదని శ్రీ చవాన్ అన్నారు

భరణాలు రద్దు చేయడానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించలేదనికూడా తాను చెప్పలేదని ఆయన అన్నారు.

ఆ విషయంపై కాంగ్రెస్ పార్టీ వైఖరి తీసుకున్నది తుది నిర్ణయం గైకొనే ముందు మాజీసంస్థానాధీశులతో కూడా చర్చలు జరపాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన చెప్పారు.

అసలు వారితో చర్చలు జరపడమేమిటని కొందరు సభ్యులు ప్రశ్నించారు. కొంతమంది సంస్థానాధీశులకు శ్రీ చవాన్ మద్దతు ఉన్నదనికూడా ఆరోపించారు.

మాజీ సంస్థానాధీశులను ప్రభుత్వం శత్రువులుగా పరిగణించడం లేదు. వారు కూడా భారతీయులే వారితో చర్చలు జరిపాలనుకోవడం [illegible] మేనని శ్రీ చవాన్ సమాధానమిచ్చారు.

మాజీ సంస్థానాధీశుల హక్కుల పరిరక్షణపట్ల సానుభూతి ఉంటుందని శ్రీ చవాన్ హామీఇచ్చినట్టు బరోడా మహారాజు ఇటీవల ప్రకటన చేసినటు వచ్చిన వార్తను శ్రీ వాజ్‌పేయ్ ప్రస్తావించారు.

దానితో శ్రీ చవాన్ తెల్ల మొహం వేసినట్లు కనిపించింది. అయితే వెంటనే సర్దుకుని అదిపూర్తిగా అవాస్తవమని చెప్పారు రాజకీయ రంగంలో ఎలా పని చేస్తుందో "మీకందరికీ" తెలుసునని శ్రీ చవాన్ అన్నారు.

భరణాల రద్దు సమస్యపై ఎప్పుడు నిర్ణయం గైకొనవచ్చో స్పష్టంగా చెప్పడం సాధ్యపడదని అయితే వీలైనంత త్వరలో నిర్ణయం గైకొంటామని అంతకు ముందు అసలు ప్రశ్నకు సమాధానమిస్తు ఆయన చెప్పారు.

భరణాల విషయంపై అసలుచర్చలకు తావులేదని బరోడా మహారాజు అన్నట్టు వచ్చిననీ అటువంటప్పుడు వారితో మాట్లాడి ప్రయోజనమేమిటనీ శ్రీ రజేన్ సేన్ ప్రశ్నించారు.

[illegible] చూడాలనీ అయితే [illegible] తుది [illegible] టగా చెప్పడం సాధ్యం కాదు కాబట్టి చర్చలు జరపాలని [illegible] శ్రీ చవాన్ సమాధానమిచ్చారు.

చర్చలు జరిపే అభిలాషవారికి [illegible] శ్రీ చవాన్ అన్నారు.

ప్రపంచంలోకెల్లా పొడవైన, బరువైన భారతీయ రైలు

భాగపూర్, నవంబర్ 15 (యుఎన్ఐ)

ప్రపంచంలోకెల్లా ఎక్కువ పొడవు ఎక్కువ బరువుకల రైలును నవంబర్ 27వ తేదీనుండి ఏడు రోజులపాటు ప్రయోగాత్మకంగా కోటా, కిరండుల్ గ్రామాలమధ్య ఆగ్నేయ రైల్వేవారు నడుపుతారు. పొడవు, బరువు విషయంలో నేకాక. ఈ బ్రాడ్ గేజిలైన్ ప్రపంచంలోని ఇతర బ్రాడ్ గేజి రైళ్ళన్నిటికన్నా ఎత్తయిన ప్రదేశంనుండి ప్రయాణించడం మరో విశేషం.

ఆగ్నేయ రైల్వే ప్రధాన పౌర సంబంధాల అధికారి నేడీ విషయాన్ని విలేకరులకు చెబుతూ డీసిల్ ఇంజన్లో నడిచే ఈ రైలులో 85 టన్నుల సరుకు పట్టే వేగను 90 ఉంటాయన్నారు. ఈ రైలు ఐదు వేల అడుగుల పొడవుకలిగి, 70 వేల టన్నుల బరువు కలిగిఉంటుంది.

సుమారు 438 కిలో మీటర్ల దూరాన్ని ఇది 42 గంటలలో చేరుతుంది కొన్నిచోట్ల ఈ రైలు సముద్ర మట్టానికి 8500 కిలో మీటర్ల ఎత్తు ప్రదేశంపై ప్రయాణిస్తుంది. ప్రపంచంలో ఇంత ఎత్తయిన ప్రదేశాన పయనించే బ్రాడ్ గేజి రైలు ఏదీలేదు.

ఈ రైలులో మాట స్పెషన్ 60 మైళ్ళకుపైగా ఉంటది. వైజాగ్ రేవుకు ఇనుప ఖనిజాన్ని శీఘ్రగతిని చేరవేయడానికి విలుగా 90 కోట్ల ఖర్చుతో రైల్వేవారు ఈ లైను నిర్మించారు.

ప్రాణవాయు సరఫరాకు కొత్త సాధనం

లండన్ నవంబరు 15

చిన్న చిన్న ఆస్పత్రులలో కూడా తక్కువ ఖర్చుతో ప్రాణవాయువు సప్లయ్ చేయడానికి ఉపయోగపడే "ఆక్సిజెన్ టెంట్" ను బ్రిటన్‌లో రూపొందించారు.

లండన్ విశ్వవిద్యాలయ శరీరశాస్త్ర శాఖలో ఒక మహిళ మరొక డాక్టరు రూపొందించిన ఈ గుడారంలో చాలా ప్రయోగాలు చేసి, పరీక్షించారు. ప్రస్తుతం లభించుతున్న ఆక్సిజెన్ డేరాలలోని చాలా సౌకర్యాలు ఈ కొత్త డేరాలో కూడా ఉన్నవి. దీనితో పని చేయడం చాలా సులభం రోగి ఇంట్లో కూడా దీన్ని ఉపయోగించవచ్చు. ఖరీదు చాలా తక్కువ. పాతదయిపోగానే మడిచి అవతల పెట్టి మరో కొత్త డేరాను కొనవచ్చు. సూచి అంతలో వుండేయీ డేరాను రోగిపడక పైన అమర్చుతారు. రోగిని కప్పివేస్తుంది.

భద్రాచలం గిరిజన బ్లాకులో కమ్యూనిటీ సెంటర్ల స్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, నవంబరు 15

భద్రాచలం గిరిజన బ్లాకులోని జన సంక్షేమశాఖ ఆధ్వర్యాన మూడు కమ్యూనిటీ సెంటర్లు దుమ్ముగూడెం [illegible] పర్ణశాల గ్రామాలలో స్థాపించబడినవి.

భద్రాచలం బ్లాకు డెవలెప్ మెంటు ఆఫీసరు శ్రీ డి కృష్ణమూర్తి బ్లాక్ అసిస్టెంటు జనసంక్షేమ శాఖ ఆఫీసరు శ్రీ బి. [illegible] సహాయంతో ఈ సెంటర్ల స్థాపనకు కృషి సలిపారు

అమెరికన్ అధికార బృందాన్ని అనుమతించే విషయం పరిశీలన

ఉత్తర వియత్నాం ప్రధాని ప్రకటన

పారిస్ నవంబర్ 15 (రాయిటర్)

బాంబు దాడులవల్ల కలిగిన విధ్వంసాన్ని పరిశీలించడానికై అమెరికన్ అధికారుల బృందాన్ని అనుమతించే విషయం పరిశీలించగలమని హానోయ్ ప్రభుత్వం తెలిపింది.

ఉత్తర వియత్నామ్ ప్రధాని ఫామ్ వాన్ డాంగ్ ఒక ఫ్రెంచి పత్రిక విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పై విధంగా అన్నారు.

చర్చలకై ఈ పరిశీలన జరిపేందుకై యుద్ధ వ్యతిరేకులకు [illegible] అమెరికన్ అధికారుల బృందాన్ని అనుమతిస్తారా అని ఆ పత్రిక విలేకరి ప్రశ్నించగా ఆయన ఆ విధంగా అన్నారు.

అమెరికా జరుపుతున్న విమాన దాడులు కేవలం సైనిక పారిశ్రామిక లక్ష్యాలకే పరిమితమవటం లేదన్న [illegible]

పంజాబ్ నుండి ఎగుమతిచేసే ధాన్యాలకై లెవీవిధింపు

చండీగఢ్, నవంబర్ 15 (పి.టి.ఐ)

పంజాబ్ నుండి ఎగుమతిచేసే బియ్యం మినహా మిగిలిన ఆహార ధాన్యాలన్నిటిపై క్వింటాలుకు రెండు రూపాయల వంతు సర్చార్జి విధించాలని రాష్ట్ర మంత్రివర్గం నేడు సమావేశమై నిర్ణయించింది.

ఈ లెవీవల్ల సమకూడే నిధులను "ఆహార బోనస్" అని పేరు పెట్టి, రాష్ట్రంలో ఆహార ధాన్యాల గిడ్డంగుల నిర్మాణానికి వినియోగించడం జరుగుతుంది.

ధర్మతేజకు ఆశ్రయం ఇవ్వరాదని కోస్టారికా ప్రభుత్వానికి సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 15 (పి.టి.ఐ)

డాక్టర్ ధర్మతేజ దంపతులకు రాజకీయాశ్రయం ఇవ్వరాదనీ ధర్మతేజ దంపతులు నేరంచేసి తప్పించుకు తిరుగుతున్న దోషులనీ కోస్టారికా ప్రభుత్వానికి నచ్చజెప్పడానికిగాను ప్రభుత్వం చర్యలు గైకొంటున్నది.

ఇందుకు సంబంధించి అత్యున్నత స్థాయిలో కోస్టారికా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతున్నదని విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ నిన్న లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

సూడాన్ మీదుగా కిరాయి సైనికుల విమానాలు వెళ్ళరాదని నిషేధం

ఖార్టూమ్ నవంబర్ 15 (ఎపి).

శ్వేతజాతి కిరాయిసైనికులను తీసుకువెళ్ళే విమానాలను సూడాన్ మీదుగా పయనించరాదని. సూడాన్‌లో దిగరాదని ఖార్టూమ్ ప్రభుత్వం నిషేధాజ్ఞలు జారీ చేసింది.

కాంగో విజ్ఞప్తి పురస్కరించుకొని సూడాను ప్రభుత్వం ఈ చర్య గైకొన్నట్లు అభిజ్ఞ వర్గాల వారు తెలిపారు

ప్రావిడెంట్ ఫండ్ ఇ. యస్. ఐ. ఏకీకరణ పట్ల అభ్యంతరం

హైదరాబాద్. నవంబర్ 15

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఉద్యోగుల ప్రభుత్వభీమా సంస్థ (ఇ. యస్. ఐ) లో కలిపి వేయాలని కేంద్రట్రస్టీల బోర్డు ఇటీవల గైకొన్న నిర్ణయానికి రాష్ట్ర ప్రావిడెంట్ ఫండ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గం నిన్న సం. ఉపాధ్యక్షుడు శ్రీ [illegible] అధ్యక్షతన సమావేశమై అభ్యంతరం తెలిపినది.

భారత అమెరికాల మధ్య స్వల్పమైన విభేదాలు

వాషింగ్టన్ నవంబర్ 15 (పి టి ఐ.)

పశ్చిమ ఆసియాతో సహా పలు అంశాలపై స్వల్పమైన విభేదాలు ఉత్పన్నం కావడంవల్ల భారత - అమెరికా సంబంధాలు ప్రస్తుతం కొంతవరకు ఇబ్బందికరంగా పరిణమించినట్లు అమెరికా అధికారులు అన్నారు.

ఆ విభేదాలవల్ల కొంత ఇబ్బంది కలిగింది తప్ప మరేమైన ఆందోళన కలిగించలేదని వారు అన్నారు.

సైనిక ఆర్థిక సహాయ సమస్య వియత్నామ్ సమస్య మొదలైనవి ఆపరిస్థితికి కారణమైనట్లు వారు తెలిపారు

పశ్చిమాసియా సమస్య విషయంలో ఇండియా పరిపూర్ణంగా [illegible] వారు బయటకు చెప్పలేదు. కానీ. తమను పూర్తిగా బలపరిస్తే బాగుండేదనేది వారి అభిప్రాయమైనట్లు వ్యక్తమైనది.

'శివసేనకు బొంబాయి సంఘటనలకు సంబంధం లేని సూచన

దర్యాప్తులో తేలినటు చవాను ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 15 (యుఎన్ఐ)

బొంబాయిలో శివసేన జరుపుతున్న కార్యకలాపాలను గురించి లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో నేడు ప్రస్తావనకు వచ్చింది.

బొంబాయిలో నివసిస్తున్న దక్షిణాదివారిపై శివసేన దాడులు జరుపుతున్నట్టు ఆరోపణలు వస్తున్నట్టు శ్రీ చవాన్ లిఖిత పూర్వకమైన ఒక సమాధానంలో చెప్పారు.

వాటిలో శివసేనకు ఎట్టి సంబంధం లేదని సూచనలు దర్యాప్తులో కనిపించాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రం ఎప్పటి కప్పుడు సమాచారం తెలుసుకుంటున్నది. ఆధారం కనిపించిన ప్రతి సందర్భంలోనూ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారనీ పోలీస్ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నదని ఆ సమాచారం ద్వారా తెలిసినదనిఆయన చెప్పారు.

వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజల రక్షణకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి హామీ కూడా ఇచ్చారనీ శ్రీ చవాన్ తెలిపారు.

ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు తిరిగి తగ్గింపు

హైదరాబాద్ నవంబర్ 15 పి టి ఐ

1964వ సంవత్సరంలో పొడిగించిన ఉపాధ్యాయుల పదవీ విరమణవయస్సు మళ్ళీ తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

పదవీ విరమణ వయస్సు పరిమితిని 55 సంవత్సరాల నుండి 58 సంవత్సరాలకు అప్పుడుపొడిగించారు ఆ ఉత్తర్వును రద్దు చేయడం ద్వారా ఇప్పుడు మళ్ళీ 55 సంవత్సరాలకే తగ్గించారు. ఈ నెల 30వ తేదీనుండి కొత్త ఉత్తర్వు అమలులోకి వస్తుంది.

